


## రామయ్య సేవలో నాగర్‌కర్నూల్ అడిషనల్ కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 09, అక్టోబర్ 2022 16 పేజీలు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

చెత్త సంఘాలకు..
# సమాధానం చెప్పాలా?

2 లో..

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త :** 'అసలు మీరు ఎందుకు వచ్చారు.. మీకు పనిపాటా లేదా... మీదో చెత్త సంఘం' అంటూ సింగరేణి సంస్థలో డైరెక్టర్ స్థాయి అధికారి అవమానించడంతో అందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గిరిజనులు తమ సమస్యలను విన్నవించ డానికి వెళ్తే సహ నం కోల్పోయి వారిపై విరుచుకు పడ్డ సంఘటన కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగింది. దీంతో మనోవేదనకు గురైన గిరిజన సంఘం నాయకులు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు.

గిరిజనులు,
గిరిజన సంఘాలను దూషించిన సింగరేణి డైరెక్టర్ (పా)
సమస్యలు విన్నవించడానికి వెళ్లిన వారిని అవమానించిన ఉన్నతాధికారి
వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు
సింగరేణి డైరెక్టర్(పా) పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

గిరిజన లంబాడ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ధరావత్ రాజ్‌కుమార్ జాదవ్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి... ఈ నెల 7వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి హెడ్డాఫీస్‌కు వెళ్లి సింగరేణిలో ఇటీవల కాలంలో భర్తీ చేపట్టిన 665 గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి సమస్యలున్న కొంతమంది గిరిజన అభ్యర్థుల గురించి రిప్రజెంట్ చేయడానికి సింగరేణి డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ ఆయన ఛాంబర్‌లో కలిశాను. డైరెక్టర్ ఛాంబర్‌లోకి నాతో పాటు గిరిజన అభ్యర్థులు అదే విధంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు, సింగరేణి మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గోళ్ల రమేష్ కూడా వచ్చారు. వీరు మా సంఘం అనగా లంబాడా ఐక్యవేదికలో జీవితకాల సభ్యుడు కూడా. అదే



2 లో..

# గుంతలతో గుబులు

### ప్రమాదాలకు నెలవుగా మారుతున్న రోడ్లు



పట్టించుకోని అధికారులు
గాల్లో కలుస్తున్న ప్రాణాలు
గుంతలతో ప్రయాణికుల నానా తంటాలు

**ప్రభాతవార్త, ఇల్లందు :** ఇల్లందు నుండి ద్విచక్రవహనంపై మహబూబాబాద్ వైపు వెళ్లెవారు తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుతారనే నమ్మకం లేకుండా పోయింది. ఇందుకు తారురోడ్డు కాస్త లోతైన గుంతలుగా మారడమే కారణం. ఈ డబుల్ రోడ్డు రాష్ట్ర రహదారుల శాఖ అధీనంలో ఉండటంతో పర్యవేక్షణ కూడా ఆ శాఖనే చూసేది. అప్పుడప్పుడూ తాత్కాలిక మరమ్మతులు చేసినా రెండు మూడు నెలలకే యథావిధిగా గుంతలు పడటంతో అనేక మంది వాహనదారులు ప్రమా దాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహనాలు ప్రమాదాల కు గురికావడంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ఈ రహదారి నుండి భద్రా చలం రాములోరి దర్శనానికి అనేక మంది వెళ్తుంటారు. ఇంత ప్రాధాన్యత ఉన్న ఈ రహదారి బాగోగులను ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది.

## యమపాశాలుగా వాటర్ ట్యాంకులు






2 లో..

పట్టుబడిన రేషన్ బియ్యం లోడు

# అక్రమాలకు.. అడ్డా!

అక్రమ వ్యాపారాలకు అడ్డాగా లక్ష్మీనగరం టూ లక్ష్మీపురం రహదారి
పేదల బియ్యం పక్కదారి
కుటీర పరిశ్రమగా పిడిఎస్ బియ్యం వ్యాపారం
అమ్యామ్యాలతో అధికారులను మచ్చిక చేసుకుంటున్న అక్రమార్కులు
తెలంగాణ నుండి బియ్యం, అటవీ ఉత్పత్తులు, ధాన్యం తరలింపు
ఛత్తీస్‌గఢ్ నుండి గుట్కాలు,గంజాయి, సిమెంట్, నాటుసారా, నిత్యావసర సరుకులు తెలంగాణకు దిగుమతి


**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం నుండి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి ప్రధాన రహదారి అయిన లక్ష్మీనగరం టూ లక్ష్మీపురం రహదారి అక్రమార్కులకు అడ్డాగా మారింది. ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో తెలంగాణలోని చెక్‌పోస్టులు లేకపోవడంతో అక్రమవ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రభుత్వం

## రాజధానికి చేరిన కొర్లగూడెం పంచాయితీ..!

తప్పుడు రికార్డులపై చీఫ్ సెక్రటరి సీరియస్
సమగ్ర విచారణ జరపాలని ఆర్డీఓను ఆదేశించిన కలెక్టర్
సమగ్ర విచారణ జరిగేనా..?
ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేనా..?

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుల అక్రమాలపై అదే గ్రామానికి చెందిన రైతు అధికారులకు చేసిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు స్పందించారు. దేవుడు వరమిచ్చినా


కలెక్టర్ నుండి ఆర్డీఓకు అందిన ఆదేశాలు

2లో...

# చెత్త సంఘాలకు సమాధానం చెప్పాలా?

(మొదటి పేజీ తరువాయి..)

విధంగా గోళ్ల రమేష్ అభ్యర్థన మేరకు మణుగూరు నుంచి వచ్చిన గిరిజన నిర్వాసితులు బానోత్ మాధవి కూడా తన ఉద్యోగ నిమిత్తమై డైరెక్టర్‌ను కలవడానికి మాతోపాటు డైరెక్టర్ ఛాంబర్‌లోకి వచ్చారు. సింగరేణి ఉద్యోగిగా గిరిజన సమస్యల పట్ల అవగాహన ఉన్న గోళ్ల రమేష్‌ని అభ్యర్థుల సమస్యలను డైరెక్టర్‌కు వివరించామని చెప్పాను. గోళ్ల రమేష్ డైరెక్టర్ (పా)కు సమస్యలను వివరించడం మొదలుపెట్టారు. మొదటి సమస్యగా మణుగూరు నుంచి వచ్చిన గిరిజన నిర్వాసితురాలు బానోత్ మాధవి, ఆమె తమ్ముడు హెచ్ఐవీ పాజిటీవ్‌గా తేలడం వల్ల మెడికల్‌లో అన్‌పిట్ అయి జీవో 34 ప్రకారం రావాల్సిన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అందుకు ప్రతిగా అతని అక్క అయిన బానోత్ మాధవి తనని కుటుంబ సభ్యురాలిగా గుర్తిస్తూ తహసీల్దార్ సర్టిఫికెట్ జారీ చేసినప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా సింగరేణి రెండు సంవత్సరాలుగా పదే పదే తిప్పుకుంటున్న విషయాన్ని డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ తరువాత జాండీస్ వ్యాధి ఉందని పేరుమీద సింగరేణి కంపెనీ అజ్మీరా విజయ్‌కుమార్ ఒక గిరిజన అభ్యర్థిని నిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేయగా వారు పరీక్ష చేసి ఫిట్ ఫర్ డ్యూటీ అని నిర్ధారించిన తరువాత కూడా అతన్ని బదిలీ వర్కర్ ఉద్యోగానికి అనర్హుడని పేర్కొంటూ మెడికల్ అన్‌పిట్ చేసిన విషయాన్ని గోళ్ల రమేష్ డైరెక్టర్‌కు వివరించి అతనిని రీమెడికల్‌కు అనుమతించాలని కోరారు. ఈ రెండు మూడు నిమిషాల వ్యవధిలో ఈ రెండు విషయాలను ప్రస్తావించినప్పుడు గోళ్ల రమేష్ ఆరు శాతం అంగవైకల్యం ఉందనే పేరు మీద బర్మావత్ రవిని మెడికల్ అన్‌పిట్ చేసి ఉద్యోగానికి అన్‌పిట్ చేశారని చెప్పబోతుండగా... డైరెక్టర్ చంద్రశేఖర్ చాలా అసహనంతో చిరాకుగా, గట్టి స్వరంతో ' నువ్వేదో ఒక్కడ ఆఫీసర్ అని ఎంటర్టైన్ చేశాను... నువ్వు వీళ్ల సమస్యలు రిప్రజెంట్ చేయడానికి కుదరదు... ఏదో ఒకసారి అంటే పోనీలే అని ఊరుకున్నా... కానీ నువ్వు ఎక్కువ చేస్తున్నావ్.. బయటికి వెళ్లిపో..' ' అని కసిరారు. దీంతో గోళ్ల రమేష్ ' అదేంటి సార్.. నేను మిమ్మల్ని ఈ మధ్యలో ఎప్పుడు కలవలేదు... నేను కాకపోతే ఈ అమాయక గిరిజనులకు ఇంకెవరు సహాయం చేస్తారు.. అయినా మొత్తం 665 గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి కానీ 350 గిరిజన నిర్వాసితుల ఉద్యోగాల గురించి కానీ 12 సంవత్సరాలుగా నేనే కదా సార్ పోరాటం చేసి సాధించింది... నువ్వే నన్ను రిప్రజెంట్ చేయకూడదు.. బయటికి వెళ్లు అంటే అది అన్యాయం సార్..' అని గోళ్ల రమేష్ డైరెక్టర్‌తో అన్నారు. దానికి డైరెక్టర్ 'నువ్వు 665 పోస్టులను, నిర్వాసితులను భుజాలకు ఎత్తుకున్నావ్... మోసావ్... తలమీద పెట్టుకున్నావ్... నాకు తెలుసు కానీ నిన్నైతే ఎంటర్టైన్ చేసేది లేదు.. నువ్వు బయటికి వెళ్లిపో.. అర్జెంట్‌గా' అన్నారు. అంతేకాకుండా నువ్వు 15 నిమిషాలు చదివి నాకు చెప్తావు... నేను దాన్ని రెండు నిమిషాలే చదువుతాను.. కాబట్టి కొన్ని గ్యాప్స్ ఉండొచ్చు.. అంతమాత్రాన నిన్ను ఎంటర్టైన్ చేయడం అనేది కుదరవు... ఇక్కడి నుంచి వెంటనే వెళ్లు బయటికి... అని చాలా అవమానకరంగా మాట్లాడారు. దానికి గోళ్ల రమేష్ 'సార్.. నేను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘానికి జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడిని... అదే విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షుడిని నన్ను రిప్రజెంట్ చేయడానికి లేదు... బయటికి వెళ్లు అని అందరి ముందు గదమాయిస్తూ అవమానించడం కరెక్టు కాదు సార్... అని అన్నారు. వెంటనే డైరెక్టర్ చంద్రశేఖర్ 'నీలాంటి పనికిమాలిన సంఘాలు ఎన్నో వస్తుంటాయి... ఎక్స్ సర్వీస్‌మెన్ సంఘమని..ఇంకేదో సంఘమని మీలాంటి వాళ్లు ఏవో చెత్త గిరిజన సంఘాల పేరు మీద నా దగ్గరకు వచ్చినంత మాత్రాన వాటన్నిటిని ఎంటర్టైన్ చేస్తానా ఏంటీ. ముందు బయటికి నడు...' అని అనేకమంది మధ్యలో అవమానంగా మాట్లాడారు. దీంతో మానసికంగా కృంగిపోయి అవమాన భారంతో గోళ్ల రమేష్ డైరెక్టర్ ఛాంబర్ నుంచి బయటికి వెళ్లిపోయారు. ఆ తరువాత బాదావత్ రాంబాబు అలియాస్ బాదావత్ రాంజాదవ్ అను నేను లోపలికి వెళ్లాను... గిరిజన అభ్యర్థి గెజిట్‌లో పేరు మార్చుకున్నప్పటికీ ఉద్యోగం ఇవ్వకుండా ఆపిన సమస్య గురించి వివరించబోగా డైరెక్టర్ 'నువ్వు కూడా బయటికి పో... వాళ్ల సమస్యలు వాళ్లు చెప్పుకుంటారు. మీ లంబాడీ సంఘాలకు పనిపాట లేదు... లంబాడీలంతా వచ్చి చెప్తుంటే నేను వినాలా.? గిరిజనుల కోసమేనా నేను ఇక్కడ కూర్చున్నది.. మాకేం పనిపాట లేదా... నీకు సంబంధం లేదు నువ్వు బయటకు నడు' అని హెచ్చరించారు. అంతేకాకుండా అక్కడికి సమస్యలతో వచ్చిన మిగతా గిరిజనులను ఉద్దేశించి 'ఏమయ్యా... మీ ప్రాబ్లం గురించి చెప్పుకోవడం రాదా.. ఆ మాత్రం తెలివితేటలు లేవా.. ఇంకొకరు చెప్తే తప్ప మనకు నడ వదా... అని అరిచారు. ఒక డాక్టర్‌గా ఎంఎన్‌జే క్యానర్సర్ ఆస్పత్రిలో పని చేస్తూ జాతి బిడ్డల కోసం హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చిన నాకు అందరి మధ్యలో జరిగిన ఈ అవమానంతో భారంగా బయటకు వచ్చేశాను. ఆ విధంగా డైరెక్టర్ గిరిజనుడినైన నన్ను కులం పేరుతో, మా సంఘం జీవిత కాలం సభ్యుడైన గోళ్ల రమేష్‌పై పబ్లిక్‌గా అందరి ముందు అవమానించడం అనేది ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం నేరం. అదే విధంగా మిమ్ములను ఎంటర్టైన్ చేయను బయటికి వెళ్లండి అని డైరెక్టర్ మమ్మల్ని అనడం సమంజసం కాదని, తమను అవమానించిన డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో డైరెక్టర్(పా)పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.



# అక్రమాలకు అడ్డా !

(మొదటి పేజీ తరువాయి..)

సరఫరా చేస్తున్న పేదల బియ్యం అక్రమ వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తుంది. కేజీ బియ్యాన్ని రూ.10 నుండి రూ.12 వరకు కొనుగోలు చేసి ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర రాష్ట్రాలలో రూ.20ల నుండి రూ.23ల వరకు అమ్ముకుంటూ సొమ్ములు చేసుకుంటున్నారు. అక్రమ పేదల బియ్యం రవాణాపై నిఘా పెట్టి దాడులు చేయాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు ఎటువంటి దాడులను నిర్వహించకుండా నిద్రపోతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నామమాత్రపు దాడులు చేసి మమ అనే తీరులో అధికారుల తీరు పలు విమర్శలకు తావిస్తుంది. భద్రాచలం డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన ప్రజాపంపిణీ చౌకదుకాణాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని చౌకదుకాణాల వద్దనే పోటీ పడి దళారులు కొంటున్నారు. అట్టి బియ్యాన్ని సరిహద్దు రాష్ట్రాలకు తరలించి అక్రమ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం ములకపాడు కేంద్రంగా సున్నంబట్టి తదితర గ్రామాలను కేంద్రాలుగా కొంతమంది వ్యాపారస్తులు ఈ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

### -సంతవ్యాపారస్తులే ఈ అక్రమ రవాణాకు మూలం

మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సంతల్లో వ్యాపారాలు చేస్తున్న కొంతమంది ఈ అక్రమ బియ్యం రవాణాతో పాటు అటవీ ఉత్పత్తులు, ధాన్యం, కలపను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకిట్లు, సిమెంట్, నాటుసారాను సైతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో వ్యాపారాలు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఎటువంటి ట్యాక్స్‌లు ప్రభుత్వానికి చెల్లించకుండా నిత్యావసర సరుకులు, గోధుమపిండి, తదితర వస్తువులను తక్కువ ధరకే తీసుకుని వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నారు. ముఖ్యంగా గంజాయి రవాణా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దుమ్ముగూడెం మండలంలో ఇది వరకే రెండు .. మూడు .. సార్లు పట్టుపడ్డ దాఖలాలు సైతం ఉన్నవి.

### -చెరుపల్లి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలి

అక్రమ వ్యాపారస్తులకు ప్రభుత్వం చెక్‌పెట్టాలంటే నిఘాను పటిష్టంగా ఏర్పాటు చేసి ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న దుమ్ముగూడెం మండలం చెరుపల్లి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి భారీగా గుట్కా ప్యాకిట్లను దుమ్ముగూడెం, చర్ల మండలాలకు తరలించి అధిక లాభాలు ఆర్జిస్తూ ప్రజా ఆరోగ్యానికి హానికరమైన గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత గుట్కా ప్యాకిట్లకు బానిసలై  అనారోగ్యం పాలవుతున్నారు. అక్రమార్కుల వ్యాపారస్తులకు ప్రధాన రహదారిగా మారిన లక్ష్మీనగరం టూ లక్ష్మీపురం రహదారిపై నిత్యం అధికారులు నిఘా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీంతో అయినా అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయవచ్చు.

# గుంతలతో గుబులు

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలం రాములవారి దర్శనానికి ఈ గుంతల రోడ్లపైనే వెళ్లి దర్శనం చేసుకుని తిరిగివస్తుంటారు. కాని పెద్ద వాహనాలకు కార్లకు ప్రమాదాలు తక్కువే, ప్రధానంగా ద్విచక్రవహనాలపై వెళ్లేవారే  అదుపుతప్పి ఎక్కువగా ఈ గుంతల్లో పడిపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రతి ఏటా గుంతల్లో పడి చనిపోవడం జరుగుతూనే ఉంది. ఈ ఏడాదిలో కూడా  10మంది చనిపోగా బయ్యారం నుండి కొత్తపేట వరకు ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనదారులు నలుగురు చనిపోయారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వివిధ పార్టీల  నాయకులు ఆందోళనలు కూడా చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందనా రాకపోగా కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టడానికి ముందుకు రాకపోవడంతో వాహనదారులకు ప్రమాదాలు తప్పటంలేదు, ప్రభుత్వం వాహన దారుల నుండి అడ్డగోలుగా వాహన పన్నులు వసూళ్లు చేస్తూ వాహనాలు వెళ్లే రహదారుల బాగోగులను విస్మరిస్తున్నది. ఇసక లారీలు అనేకసార్లు ఈగుంతల్లో అదుపుతప్పి పల్టీలు కొట్టిన సంఘటనలు కోకొల్లలు అయితే ప్రాణనష్టం మాత్రం జరగలేదు. గత సంవత్సరం వరకు ఈ రహదారి మరమ్మతులు రాష్ట్ర రహదారుల శాఖ పర్యవేక్షించేది ( ఆర్‌అండ్ బి), కాని వలిగొండ నుండి  భద్రాచలం కొత్తగూడెం వరకు జాతీయరహదారిగా మారడంతో ఈ రోడ్డుబాధ్యతలు  జాతీయ రహదారుల  శాఖ ఆధీనంలోకి వెళ్లింది. అయినా ఎలాంటి మార్పులేదు. గుంతలను పూడ్చింది లేదు. బాగుచేసిందీ లేదు. అయితే  నేషనల్ ఎన్‌హెచ్ 390 రహదారిగా  గుర్తించి టెండర్ ప్రకియ కూడా కొనసా గింది. ప్రస్తుతం వలిగొండ నుండి తొర్రూర్ వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో పనులు కూడా కొనసాగుతున్నవి. మిగిలిన కిలోమీటర్లకు టెండర్ ప్రక్రియ జరిగిందో లేదో గాని అప్పటివరకైనా తాత్కాలికంగా మరమ్మతులు చేపడితే ప్రమాదాలనుండి వాహనదారులు బయటపడతారు. గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు  అనేక ఇబ్బందులు పడుతున్నారు . గతంలో బయ్యారం వద్ద ఉన్న అలిగేరు బ్రిడ్జి దెబ్బతినడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమై, పై అధికారులకు తెలిపే వరకు కూడా బ్రిడ్జిబలహీనంగా ఉంది అనేవిషయాన్ని అర్‌అండ్‌బి శాఖ గుర్తించలేదు. రాజకీయపార్టీలు చేసే అందోళనలకు కూడా స్పందిం చడంలేదు ఈ ప్రభుత్వం. బాద్యత ఏ శాఖదైనా ప్రజలప్రాణాలు పోకుండా కాపాడాల్సిన గుంతల బాద్యత మీపై ఉంటుంది. రహదారులు సక్రమంగా లేక గుంతలుగా ఉండి ప్రమాదాలకు గురై ప్రణాలు పోగొట్టుకుంటున్న ఆకుటుంబాలను ఎవరు ఆదుకోవాలి వారిచావులకు  బాద్యులు ఎవ్వరు?

# రాజధానికి చేరిన కొర్లగూడెం పంచాయితీ..!

(మొదటి పేజీ తరువాయి..)

పూజారి అడ్డుపడుతున్నట్లు ఉంది మండల రెవిన్యూ డివిజన్ కార్యాలయం పరిస్థితి. ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నా జరుగుతున్న జాప్యంపై ఫిర్యాదుదారుడు ఆందోళనకరంగా ఉన్నట్లు కనబడుతోంది. 2018 నుండి 2022 వరకు లేని భూమిని సృష్టించి, అక్రమ పాస్‌పుస్తకాల ద్వారా రైతుబంధు పొందుతూ ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి, అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను మోసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉదంతానికి ఈసారైనా తెరపడనుందా..? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ కమీషనర్ స్థాయికి చేరిన అక్రమ పాస్‌బుక్‌ల వ్యవహారంపై పరిష్కారం దొరకనుందా..? వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని కొర్లగూడెం రెవిన్యూ గ్రామంలో భూమి లేకుండానే సర్వే నెం. 422/ఈ/5 బై నెంబర్‌తో పాస్‌బుక్‌లు చేయించుకోవడమే గాకుండా అట్టి భూమిని ప్రభుత్వ ఉపాధ్యాయులైన మోదుగు లీల, తన భర్త లక్ష్మయ్యకు బదలాయింపు చేసిన తీరు. అదే సర్వే నెంబర్లలో భూమి లేకుండా మరి కొందరు పాస్‌బుక్కులు పొందిన విషయంపై అధికారులు ఉదాసీనత ప్రదర్శించడంతో కొర్లగూడెం పంచాయితీ రాష్ట్ర రాజధానికి చేరుకుంది. తనకు జరగబోయే అన్యాయాన్ని గ్రహించిన ఫిర్యాదుదారుడు చాట్ల వెంకటేశ్వర్లు కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారికి, ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఫిర్యాదుదారుడు రెవిన్యూ శాఖ కమీషనర్, ప్రభుత్వచీఫ్ సెక్రటరిను సంప్రదించారు. ఫిర్యాదుదారుడు దరఖాస్తును పరిశీలించిన రెవిన్యూ కమీషనర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వంను మోసం చేస్తున్న ఉపాధ్యాయులపై మండిపడ్డారు. ఫిర్యాదుదారుడు దరఖాస్తుపై స్పందించిన ఆయన అధికారుల ఆలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించినట్లు తెలిసింది. అక్రమ పాస్‌పుస్తకాల వ్యవహారంపై సమగ్ర విచారణ పూర్తి స్థాయిలో జరిపి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా చీఫ్ సెక్రటరి కార్యాలయం హైద్రాబాద్ నుండి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి..)

వరకు ఆదేశాలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ఆర్డిఓకు ఆదేశాలు జారీచేశారు. ఎవరైతే ప్రభుత్వ ధనంను అక్రమంగా దండుకుంటూ అక్రమాలకు పాల్పడ్డారో వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో లాగే అధికారులు తూ.. తూ. మంత్రంగా విచారణ చేస్తారా..? లేక ఉన్నతాధికారి ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఫిర్యాదుదారుడికి న్యాయం చేస్తారా..? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఏది ఏమైనా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించాల్సి ఉండగా ఉదాసీనత ప్రదర్శిండచంతో ఫిర్యాదుదారుడు రాజధానికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా సమగ్ర విచారణ జరిగి, ఫిర్యాదుదారునికి న్యాయం చేకూరాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ట్రైన్‌లో నుంచి జారిపడి వ్యక్తి దుర్మరణం



సంఘటన స్థలానికి చేరుకున్న ఖమ్మం జీఆర్పీ ఎస్సై భాస్కరరావు మృతుని వద్ద లభించిన అతని ఆదార్‌కార్డు ఆదారంగా మృతుడు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని గంగానగర్

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
నుండి జారిపడి ఒక ప్రయాణీకుడు దుర్మరణం చెందిన సంఘటన శనివారం మధిర రైల్వే జిఆర్పీ పరిధిలో జరిగింది. జిఆర్పీ ఖమ్మం ఎస్సై భాస్కర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... శనివారం ఉదయం మధిర, మోటమర్రి రైల్వే స్టేషన్ల మద్యన ఉన్న వైరా ఏరు రైల్వే బ్రిడ్జి అప్ లైన్ రైలు పట్టాలపై వెలుతున్న గుర్తు తెలియని రైలుబండి లో నుండి ప్రమాదవశాత్తు క్రింద పడి ఒక వ్యక్తి మరణించాడు. ఈ విషయాన్ని రైల్వే ట్రాక్ రిపేర్ సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

ప్రాంతానికి చెందిన మూషిక యశ్వంత్ (26)గా గుర్తించారు. మృతుని జేబులో లబించిన టికెట్ ఆదారంగా మృతుడు విజయవాడ నుండి మంచిర్యాలకు ప్రయాణిస్తుం డగా రైలు బండి నుండి ప్రమాదవశాతునత క్రింద పడి మృతి చెంది ఉంటాడని రైల్వే ఎస్సై పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి సేవ పంచనామా నిమిత్తం మధిర సీహెచ్‌సి ఆస్పత్రికి తరలించి నట్లు ఇతని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసినట్లు జీఆర్పీ, ఎస్సై భాస్కరరావు తెలిపారు.

## దివ్యాంగుడిని దూషించిన సర్పంచ్‌ను పదవినుంచి శాశ్వతంగా తొలగించాలి

**పాలకుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
దివ్యాంగుడిని దూషించిన సర్పంచ్‌ను శాశ్వతంగా పదవినుంచి తొలగించాలని నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సేవాసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా హన్వాద మండలంలోని పుల్పోనిపల్లి గ్రామానికి చెందిన కిష్టయ్య అనే దివ్యాంగుడు గ్రామపంచాయతీ నర్సరీలో 2020 ఏప్రిల్‌నుంచి 2022 ఆగస్టు వరకు చేపట్టిన అభివృద్ధి ఖర్చు, చేపట్టిన నిధుల వివరాలను ఆర్టీఐ ప్రకారం పంచాయతీ కార్యదర్శిని కోరగా ఈ విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ శ్రీనివాసులు, కిష్టయ య ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేయడం జరిగిందన్నారు. ఈసంఘటనపై స్పందించిన కలెక్టర్ సర్పంచ్‌ను సస్పెండ్ చేయడం హర్షణీయమన్నారు. సర్పంచ్‌ను శాశ్వతంగా పదవినుంచి తొలగించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అంజయ్య, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, బొంకూరి ఉప్పలయ్య, యాదగిరి, బి.సోమన్న, డి.వెంకన్న, మధు,యాకన్న పాల్గొన్నారు.



## మునుగోడులో బీఎస్‌పీ అభ్యర్థిని గెలిపించాలి

**జనగామ, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలో బీఎస్‌పీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్ అధ్యక్షతన స్థానిక విజయఫంక్షన్‌హాల్‌లో జిల్లా ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అధయక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీన్‌కుమార్ రాష్ట్రంలో బీసీలకు 60నుంచి 70అసెంబ్లీ సీట్లు బీసీలకు ఇస్తామని, బీసీలకు రాజ్యాధికారంలో వాటాలు తెస్తామనే నినాదంతో మునుగోడు ఉప ఎన్నికలో అభ్యర్థి ఆందోజు శంకరాచారిని ప్రకటించడం జరిగిందన్నారు. మూడుపార్టీల అభ్యర్థులు రెడ్డిసామాజికవర్గానికి చెందిన వారిని నిలబెట్టడం జరిగిందని, బీఎస్‌పీ పార్టీ మాత్రం బీసీ అభ్యర్థిని ప్రకటించడం మునుగోడు ప్రజలు 75సంవత్సరాల చరిత్రలో బీసీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు పరిపాలనలో అసమర్థులుగా చిత్రీకరించడమే అగ్రవర్ణ ఆధిపత్యనాయకుల కుట్రలో భాగమన్నారు. మునుగోడు గడ్డను బీఎస్‌పీ అడ్డగా చేసే దిశగా పయనిస్తూ మాయావతికి బహుమతిగా అందోజి శంకరాచారిని ఎమ్మెల్యేగా గెలిపించి బహుమతిగా అందించే దిశగా బహుజన సమాజ్‌పార్టీ జిల్లానాయకులు ముందుకు వెళ్లుతున్నారన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుగు మహేందర్, రొడ్డసుధాకర్, గూడూరు రాజ్, బక్క మారయ్య, రొడ్డ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహాదీక్షకు తరలిన హిందూసంఘాలు

**జనగామ టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
రాజాసింగ్‌పై పెట్టిన పీడీయాక్టు రద్దుచేయాలని జనగామ జిల్లానుంచి హిందూసంఘాల నాయకులు తరలివెళ్లారు. శనివారం జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జెండా ఊపి వాహనాలను హిందూ సంఘాల ప్రతినిధులు మంచాల రవీందర్, గునిగంటి రామకృష్ణ, బచ్చుబాలనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే రాజాసింగ్ మీద కక్షకట్టి అరెస్టుచేసి వారి మీద పెట్టిన పీడీయాక్టును నిరసిస్తూ శనివారం హిందూసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాదీక్షకు జనగామ నుంచి హిందూసంఘాల ప్రతినిధులు తరలివెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో పులిగిళ్ల ఉపేందర్, కూరోజు సదానందచారి, రవీందర్, ముక్కస్వామి, దడిగె జంపన్న, యాసారపు గుజ్జుల కుమారస్వామి, అంజయ్య, గండినాగరాజు, నరేందర్, మంగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్‌లో అట్రాసిటీ కేసుపై విచారణ

**రఘునాథపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుపై ఏసీపీ డి.రఘుచందర్ శనివారం విచారణ చేపట్టారు. ఇబ్రహీంపురం లో ఈనెల 3న సద్దుల బతుకమ్మ వేడుకల సంద ర్భంగా దళితమహిళ మేకల రమ్యశ్రీని అదే గ్రామానికిచెందిన కాసర్ల అంజ మ్మ, కాసర్ల నర్స మ్మ, పోకల భాగ్యలక్ష్మీ, దామెర సుజాత కులంపేరుతో దూషించి అవమానపర్చగా, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నలుగురిపై అట్రాసిటి కేసు నమోదు చేసిన విషయం విదితమే.

## నేరాలు-దారుణాలు

### భర్త ఇంటి ముందు భార్య నిరసన



**ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 8:**
భర్త ఇంటి ముందు భార్య నిరసన వ్యక్తం చేసిన ఘటన శనివారం స్థానిక ఇందిరానగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కాసం సౌగంధిక (22) అను యువతికి 2021 డిసెంబర్ 1న నవజీవన్ అను ఓ ప్రైవేట్ కళాశాల లెక్చరర్‌తో వివాహం జరిగింది. అనంతరం నవజీవన్‌కు ఇంతకు ముందే మరొక వివాహం జరిగిందని, ఆ వివాహం జరిగిన విషయాన్ని తెలియనివ్వకుండా తన తల్లిదండ్రులను నమ్మించి తనను వివాహం చేసుకున్నాడని సదరు యువతి వాపోయింది.ఇప్పుడు తనను కూడా శారీరకంగా, మానసికంగా హింసిస్తూ తనకు నేను ఇష్టం లేదంటూ పలుమార్లు భౌతికంగా గాయపరిచాడని తెలిపింది. ఈ విషయం తన తల్లిదండ్రులకు తెలిపితే ఆమె వారు అల్లుడిని ప్రశ్నించేందుకు ఇంటికి వెళ్లగా అమ్మాయి అత్త,వదినలు తమకు ఇష్టం లేకుండా బలవంతంగా తన కుమారుడికి ఈ వివాహం జరిపించారని, మరోసారి తమ ఇంటి వైపు రావద్దని హెచ్చరించారన్నారు. దీంతో ఒక్కగానొక్క కూతురికి అంగరంగ వైభవంగా లక్షల కట్నం వెచ్చించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆయువతి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. గతంలో వివాహమాడిన యువతిని కూడా ఇదే విధంగా హింసిస్తే పెద్ద మనుషుల సమక్షంలో విడాకులు ఇప్పించారని, తనకు కూడా ఈ మోసగాడు అవసరం లేదని ఈ విషయంపై పోలీసు అధికారులు స్పందించి తగు న్యాయం జరిగేలా చూడాలని ఆమె కోరింది.

### రైలు నుంచి కిందపడి యువకుడు మృతి

**కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నుంచి వెళ్తున్న రైలు నుంచి ప్రమాదశాత్తు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కొత్తగూడెం నుంచి ఎళ్తున్న రైలులో ప్రయాణిస్తునన పాల్వంచ మండలం వీరునాయక్ తండాకు చెందిన ఓ యువకుడు రైలు నుంచి జారి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు అయ్యాయి. ఒక కాలు విరిగిపోగా, రెండో కాలుకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. ఇది గమనించిన ప్రయాణీకులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**
కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండలంలోని సాటివారిగూడెం గ్రామానికి చెందిన ఎజ్జు మధు (35) మద్యానికి బానిసై తరచూ మద్యం సేవిస్తూ ఉండే వాడు., దీంతో శుక్రవారం నాడు భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. భార్య మందలించడంతో మనస్థాపానికి గురైన మధు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తండ్రి ఎజ్జు సామేల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# కమ్యూనిస్టులపై నోరుజారితే సహించం : సీపీఐ

<u>సారపాక, ప్రభాతవార్త:</u>

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఏఐటీయూసీ ఆఫీస్ నుండి సిపిఐ ప్రదర్శనగా బయలుదేరి మనుగోడు ఎన్నికల సభలో కమ్యూనిస్టులపై నోరు జారిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖబడ్దార్ అంటూ నినాదాలు చేస్తూ సారపాక సెంటర్లో రాజగోపాల్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ఖబడ్దార్ రాజగోపాల్ రెడ్డి కమ్యూనిస్టు జోలికి వస్తే నీకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. కమ్యూనిస్టులు అంటే నీలాంటి మోసగాళ్ళు, 420 గాళ్ళు కాదని,



నీ చరిత్ర అందరికీ తెలుసని, కాంగ్రెస్‌లో గెలిచి ఎన్నో పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ని మోసం చేసావు అని అన్నారు. బిజెపితో మోసా కారు ఒప్పందం చేసుకొని కోట్లాదిరూపాయల లబ్ధి పొంది కమ్యూనిస్టులను అనటానికి నీకు అర్హత లేదని నువ్వు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే నీకు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. త్వరలో జరగబోయే మునుగోడు ఎన్నికల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సబ్కాం నాగేశ్వరావు, సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, జహీర్, వంకాయలపాటి నాగేశ్వరావు, మహిళా నాయకురాలు గౌస్య బేగం, ఎస్ జనార్ధన్,, ప్రజా నాట్యమండలి కళాకారులు రాము, రాంబాబు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి -సిపిఎం

<u>సారపాక ప్రభాతవార్త :</u>




పోడు రైతులందరికి పట్టాలు ఇవ్వాలని మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఏడాదిన్నర రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చి దరఖాస్తులను సేకరించిందన్నారు. అయినా ఇంకా కొంత అధికారికంగా పోడు దారులపై దాడులు జరుపుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వెంటనే కేసుల్ని ఎత్తివేయాలని పోడు భూములపై బూర్గంపహాడ్ మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. లేని ఎడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న నాటుసారా స్వాధీనం

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు శనివారం దాడి చేసి పట్టుకున్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బి.గణేష్ ఆదేశాల మేరకు ఏఈఎస్ ఎక్సైజ్ సీ.ఐ సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి సుజ్ఞానపురం గ్రామం నుండి మోటారువెహికల్‌పై గుడుంబాను తరలిస్తున్న భూక్యా సాంబ, భూక్యా కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 80 లీటర్ల నాటుసారాను ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీన పరుచుకుని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. మరో వ్యక్తి భూక్యా హరిబాబు పరారీ అయ్యాడని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై ఎస్కే అహ్మద్, హెడ్‌కానిస్టేబుల్ ఎం.ఏ.కరీం, జీ.బాలు, సిబ్బంది సుధీర్, హరీష్, వెంకట్, విజయ్, పాల్గొన్నారు.

## టీఎస్‌టీడీపీ ప్రెసిడెంట్‌ని కలిసిన టీడీపీ నేత మాధవిలత

<u>బూర్గంపహాడ్ ప్రభాతవార్త :</u>



పినపాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు తాత మాధవి లత ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ టిడిపి అధ్యక్షులు చక్కని నరసింహులును మర్యాద పూర్వకంగా కలిసారు. మాధవిలతతో పాటు మణుగూరు పట్టణ అధ్యక్షులు కూచిపూడి బాబు, సమితి సింగారం సర్పంచ్ బచ్చుల భారతి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల శ్రీనివాసరావు, కరకగూడెం మండల కార్యదర్శి చందా మధు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యం స్వాధీనం

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



చర్ల నుండి అక్రమంగా ప్రజాపంపిణీ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ శనివారం తన సిబ్బందితో కలిసి దాడి చేసి వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలించారు. చర్ల నుండి పాల్వంచకు టిఎస్28టి6633 అనే బొలోరో ట్రాలీ వాహనంలో అక్రమ బియ్యం తరలిస్తున్నారే సమాచారం మేరకు దుమ్ముగూడెం పోలీసులు పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద దాడి చేసి పట్టుకున్నారు. ఆ వాహనంలో సుమారు 35 క్వింటాల బియ్యాన్ని స్వాధీన పరుచుకుని వాహనాన్ని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి సివిల్‌సప్లై అధికారులకు సమాచారం అందించారు.



## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే గురువు సంతోష్ పడతాడు

<u>తిరుమలాయపాలెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త :</u>

పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఎంతో సంతోషపడతాడని పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు కందిమళ్ళ లింగయ్య అన్నారు. మండల పరిధిలోని కాకరవాయి హైస్కూల్‌లో 2003-2004లో జరిగిన పూర్వ విద్యార్థులు శనివారం రోజు ఎంతో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని లింగయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి గురువు చెప్పిన విద్యాబుద్దులు నేర్చుకుని ఉన్నత శిఖరాలు ఎదిగినప్పుడే గురువుకిచ్చే మర్యాదఅని అన్నారు. కాకరవాయి పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఎంతో మంది ఉన్నత శిఖరాలు అధిరోహించారని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం దేశంలో వివిధ కళాశాలలో విద్యాబుద్దులు నేర్పుతున్న కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఉపాధ్యాయులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన గురువులను, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటరెడ్డి, రామలింగయ్య, రామచంద్రారావు, సోమయ్య, శ్రీనివాస్, మహేష్, నేతాజీ, విజయనిర్మల, చంద్రిక, జ్యోతిలతో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకృష్ణ వివాహేతర సంబంధంపై భార్య ఫిర్యాదు

<u>లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:</u>

తన భర్త వివాహేతర సంబంధం పెట్టుకొని తనను వేధిస్తున్నాడని... తనను బెదిరింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపిస్తూ వాసం కరుణ లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లికి చెందిన వాసం రామకృష్ణ - వాసం కరుణ భార్యాభర్తలు. వీరికి వివాహంజరిగి పదేళ్ల అవుతుంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కానీ గతం కొన్ని సంవత్సరాలుగా వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఆమెను రోజు కార్‌లో తీసుకయొని బయట తిరగడం జరుగుతుందని, గత నెల రోజుల నుంచి తన అత్త, తన భర్త ఇద్దరు కలిసి వాసం రామకృష్ణకు రెండవ వివాహం చేయిస్తామని, ఇందుకు తన అంగీకారం తెలపమని తనను చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇదే విషయంపై ప్రతీ రోజు తాగి వచ్చి తిట్టడం, కొట్టడం జరుగుతుంది. తన అత్త కూడా తన భర్తకు సపోర్టు చేస్తూ తనను వేదించేవారు. బయట రాజకీయాల్లో వంద మందితో తిరుగుతాడు... నా కొడుకును ప్రశ్నించవద్దు... తన ఫోన్ నువ్వు ఎందుకు చెక్ చేస్తావ్ అంటూ నన్ను బెదిరించేది. అదే విధంగా నేను తెచ్చిన కట్నం సరిపోలేదని, రెండో పెళ్లి చేయిస్తామని చెప్తున్నారని తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయమై లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

### ఎస్సై వరాల శ్రీనివాస్

<u>తిరుమలాయపాలెం,అక్టోబర్ 8, ప్రభాతవార్త :</u>

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వాన్ని కలిగిస్తాయని ఎస్ఐ వరాల శ్రీనివాస్ అన్నారు. బచ్చోడు గ్రామంలో బోళ్ళ వెంకటరావు ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ..... యువకులు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని గెలిచినవారు ఓడిపోయిన వారి పట్ల స్నేహభావం చూపించాలని క్రీడల్లో ఎవరో ఒకరు విజయం సాధిస్తారని అంతమాత్రాన నిరాశ పడవద్దని గెలుపు కోసం ప్రయత్నిస్తే విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా యూనిటీ ఆఫ్ మాల మండల అద్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.... యువతను ప్రోత్సహిస్తూ గ్రామంలో క్రీడలు నిర్వహించడం అనేది మంచి ఆలోచన... దీని పట్ల యువత చాలా ఉత్సాహంతో విజయాలు సాధిస్తారు. యువతకు చదువు, జ్ఞానం ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. విజయం సాధించిన విజేతలకు మొదటి, రెండవ, తృతీయ బహుమతులు అందజేవారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు గుజ్జ రామకృష్ణ, బోళ్ళ వెంకట్రావు, దాత ఆర్ వెంకటేశ్వర్లు, గంధం నాగరాజు, చిట్టిమల్ల వీరభద్ర, బందారు వీరబాబు, అనపర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీ(టీ)ఆర్ఎస్ లో అంతా కేసీఆర్ వర్గమే

**బోనకల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

బీ (టీ) ఆర్ఎస్ పార్టీలో కొనసాగుతుననన వారంతా కేసీఆర్ వర్గమేనని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు అన్నారు. శనివారం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... మండలంలోని రాపల్లి గ్రామంలో బీ (టీ) ఆర్ఎస్ పార్టీలో 2వర్గాలు ఉన్నాయంటూ వచ్చిన వార్తలు వాస్తవం కాదన్నారు. వ్యక్తిగత కక్షలతో పార్టీని అభాస్పాలు చేసే వ్యక్తుల పట్ల అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం ఇన్‌చార్జీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆద్వర్యంలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి



చేస్తున్నారన్నారు. ఒక పార్టీలో రెండు గ్రూపుల ఉన్నాయంటూ వచ్చినటువంటి వార్తలు వాస్తవం కాదన్నారు. రాపల్లి గ్రామంలో అన్నదమునమల మధ్య జరుగుతున్న భూ వివాదంతో మిర్చి పైరును ద్వంసం చేసుకున్నారు. మిర్చి పైరు పీకేసే విషయంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎట్టి సంబంధం లేదన్నారు. అంతే కాకుండా గ్రామంలో జరుగుతున్న ఘర్షణలకు టీఆర్ఎస్ పార్టీకి ఎట్టి సంబంధం లేదన్నారు. వారి వ్యక్తిగత వివాదాలను పార్టీపై రుద్దటం గ్రూపులు ఉన్నాయనడం సరికాదన్నారు. పంటలు నాశనం చేయడం వాహనాలను తగులు పెట్టటం ఘర్షణ సృష్టించటం వంటి వాటికి టీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించదన్నారు. ఇలాంటి సంఘటల నకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు కోరారు. ఈ సమావేశంలో రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, మండల యూత్ అధ్యక్షులు షేక్ నజీర్, మండల కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు

**బోనకల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

క్రై సంస్థ సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆద్వర్యంలో బోనకల్ మండలంలోని కలకోట, బోనకల్, జానికిపురం, గోవిందాపురం, చొప్పకట్లపాలెం గ్రామాలలో కిశోర బాలికలకు రుతుక్రమం సమయంలో బాలికలకు ఉన్నటువంటి అపోహలు, ఆ సమయంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు,. ఏఎన్ఎంలు మాట్లాడుతూ.... గ్రామాలలో ఉన్న కిశోర బాలికలు వారి యొక్క నెలసరి సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన జరిగే ఇబ్బందులను, వారిలో ఉన్న అపోహలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో నెలసరి ముందు కిశోర బాలికలలో



వచ్చేటువంటి శారీరక, మానసిక మార్పులు గురించి, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన పరిశుభ్రతలు, బలవర్ధకమైన ఆహారం గురించి తెలియజేసూనత ఎన్ఇహెచ్ఎ అనగా న్యూట్రిషన్, ఎస్సర్సైజ్, హైజీన్, అబ్జర్బంట్స్ గురించి తెలిపారు. ఈ పిరియడ్స్ టైంలో ఆధునిక కాలంలో వాడుకలో ఉన్నటువంటి వివిధ రకాలైన ప్రోడక్ట్‌ల గురించి తెలియజేస్తూ ఇప్పటివరకు వారిలో ఉన్నటువంటి అపోహాలను,



ఎప్పటినుంచో ఆచారంలో ఉన్నటువంటి మూడనమ్మకాలను తొలగించి బాలికలను చైతన్యపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు గురువయ్య, రాణి, నర్సమ్మ, కరుణ, అరుణ, కుమారిలతో పాటుగా ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు యమేలమ్మ, విజయరత్నం, తులసి, దుర్గ, అరుణ, అంజలిదేవి, శిరోమణి, రాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

**బోనకల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

బోనకల్ మండల కేంద్రంలోని శనివారం రాత్రి సాయిబాబా ఆలయం వద్ద ఉన్న నవదుర్గాదేవి ఆలయంలో, దేవీ శర్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోలాటం, నృత్యాలతో, జానపద కళాకారులు, గుజరాత్ కళాకారులచే డప్పు నృత్యాలు, డప్పు వాయిద్యాలతో, భాణసంచా పేలుస్తూ, బోనకల్ సెంటర్ ప్రధాన వీధుల్లో వేలాది మంది ప్రజలు ఊరేగింపు, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ కోపరేటీవ్ సొసైటీ చైర్మన్ సాయిబాబా ట్రస్ట్ ప్రదాన కార్యదర్శి



చావా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, పోటు వెంకటేశ్వర్లు, కరువేదుల పిచ్చయ్య, నందమూరి సత్యనారాయణ, భక్త బృందం,



భక్తులు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్డీలో చేరికలు

### - పార్టీలోకి చేరుతున్న ఇరుగు నాగన్న

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

గత కొన్ని సంవత్సరాల నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలో చీలికల కారణంగా నాయకులు ఎవరి వర్గంలో వారే పనిచేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలోనే శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో చంద్రన్న వర్గానికి ఇరుగు నాగన్న ఆపార్టీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న నాయకత్వంలో మాతృ సంస్థ అయిన ఎన్డీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయటానికి విడిపోవడం కంటే సంఘటితంగా ఉండి బలమైన విప్లవ పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నదని అందుకు విప్లవ శ్రేణులంతా ఒకే తాటిమీదికి రావలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దోపిడీ పాలకవర్గ పార్టీల ప్రజా వ్యతిరేక



విధానాలను ఎండగట్టి పునాది కలిగిన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి విప్లవ శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు హలావత్ లింగ్యా నాయక్, తొర్రూరు డివిజన్ కమిటీ నాయకులు ఊడుగుల లింగన్న, నక్క యాకయ్య, యుగంధర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.




## నేడు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

తెరాస రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం యోజకవర్గంలో పర్యటించనున్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి నుండి వైరా చేరుకొని అక్కడ నుండి మధిర మండలంలోని వంగవీటి గ్రామానికి రానున్నారు. ఆ తర్వాత మధిర పట్టణంలో అకనకడినుండి అంబర్పేట గ్రామానికి చెరుకుంటారు. అనంతరం బోనకల్ మండలంలో చినపిరవెల్లి, జానకిపురం, రావినూత, బోనకల్ గ్రామాలలో ఆయన పర్యటించనున్నారు. అనంతరం చింతకాని మండలంలోని నాగిలిగుండా, కోమట్లగూడెం, చింతకాని, నర్సింహాపురం, కోడుమూరు గ్రామాలలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన కొనసాగుతున్నది. ఈ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం కావడంతో పాటు పలు పరామర్శలు ఇతర ప్రైవేట్ కార్యక్రమాలలో ఆయనతో పాటు ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత



**బోనకల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

ఆళ్ళపాడు గ్రామంలో వర్షాబావ పరిస్దితులు వలన డ్రైనేజీలలో నీటి గుంటలలో మురుగునీరు వచ్చినందున గ్రామంలో వీధ/ల వెంట బ్లీచింగ్ చల్లించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందు డ్రైనేజీలలో ఎవ్వరి ఇంటి ముందు వారు చెత్తా, చెదారం వేయకుండా మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే తొలగించడమేనా....?

**ముదిగొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

ముదిగొండ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తేరాల రామారావును గ్రామ అధ్యక్షులుగా తొలగించడంపై బీసీ వర్గాల నాయకులు మండిపడుతున్నారు. అక్టోబర్ 5న టీఆర్ఎస్ పార్టీనీ, బీఆర్ఎస్‌గా కేసీఆర్ ప్రకటించగా పార్టీ నేతలు మండల కేంద్రంలో సంబురాలు జరుపుతున్నారు. ఈ సంబురాలకు స్దానికంగా ఉండే గ్రామ శాఖ అధ్యక్షులు, మండల టీఆర్ఎస్ నాయకులు తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని నిలదీశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న నన్ను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశానని తెలిపారు. అగ్రకులాన్ని ప్రశ్నించినందుకే గ్రామఅధ్యక్షుల నుండి తొలగించారని కనీసం సమాచారం లేకుండా గ్రామంలో ఉండే కార్యకర్తలను కూడా సంప్రదించకుండా ఏక పక్షంగా సస్పెండన చేయటం ఏమిటని..? ప్రశ్నించారు. దీనంతటికి కారణం మండల నాయకత్వంలో ఎక్కువగా అగ్రవర్ణాల వారి ఆధిపత్యం ఉందని అందుకే బీసీలను చులకన భావంతో చూస్తున్నారని ఈ అన్యాయం నా ఒక్కడికే కాదని మండలంలో ఉండే ప్రతి బీసీ నాయకులకు, ప్రతి బీసీ ప్రజా ప్రతినిధులకు జరుగుతూనే ఉందని అందుకే మండల నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కట్టకూరు గ్రామంలో వివాదంగా మారిన బీఆర్ఎస్ పార్టీ నాయకులని సస్పెండ్ చేస్తామని చెప్పిన నాయకులు ఆయన ఓసి కావడంతో సస్పెండన చేయలేదని అంటే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, బీఆర్ఎస్ పార్టీలో కులమతాలతో సంబందం లేకుండా అందరి కార్యకర్తలను కలుపుకొని పోయేలా జిల్లా నాయకులు చొరవ చూపాలని ఈ ఒంటేద్దు పోకడని అరికట్టాలని డిమాండ్ చేశారు.

## వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలు

**ముదిగొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో వన్యప్రాణ/ల సంరక్షణ వారోత్సవాలలో భాగంగా కూసుమంచి రేంజ్ ఆఫీసర్ పి శ్రీనివాస్‌రావు వన్యప్రాణుల ఆవశ్యకతను గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం వన్యప్రాణుల గురించి వాటి ఆవశ్యకతను గురించి తెలిపే పుస్తకాలను యువతకు అందజేశారు. అ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ పి సురేష్‌కుమార్, బీట్ ఆఫీసర్ ఎం హరికృష్ణ, వై మదు, గ్రామస్దులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లతండాను పట్టించుకోండి మహాప్రభో..!

**రఘునాథపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా ఏర్పడిన యాపలగడ్డతండా గ్రామపంచాయతీ పరిధిలోగల చర్లతండాలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా ఇటీవల మంచిగా ఉన్న సీసీరోడ్డుపై మట్టిని పోసి తమ సొంతలాభంకోసం గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని చర్ల తండా గ్రామస్తులు ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ గోడును తండావాసులు ఎన్నిసార్లు అటు సర్పంచ్‌కు, ఇటు కార్యదర్శికి చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లు మొత్తం బురదమయంగా మారి వర్షపు నీరు వెళ్లడానికి సరియైన డ్రైనేజీ సౌకర్యం లేక నీరు ఇళ్లవద్దనే నిలిచి దోమలు, ఈగలతో ఇళ్లలో ఉన్న వారి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తున్నాయని వారు అన్నారు. అదేవిధంగా తండా నుంచి గర్భిణీస్త్రీలు ఆస్పత్రులకు వెళ్లాలన్నా సరైన రహదారి సౌకర్యం లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే రాజయ్య గతంలో రోడ్డు విషయంలో తండావాసులకు హామీ ఇచ్చి మర్చిపోయారని వారు ఈసందర్భంగా గుర్తుచేశారు. అటు అధికారులుగానీ ఇటు ప్రజాప్రతినిధులుగానీ చర్లతండాను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక ్తంచేశారు. నేతలకు ఎన్నికలప్పుడే గుర్తుండే చర్లతండా ఎన్నికల తరువాత వారికి గుర్తుండకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. తండాలో సరియైన డ్రైనేజీ సౌకర్యం లేక వర్షంపడటంతో రాత్రి అయ్యిందంటే చాలు ఇళ్లలోకిప ఆములు తేళ్లు రావడంతో పిల్లలు ఉన్న తల్లిదండ్రులు, పెద్దలు భయంతో గడపాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా మండల ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి తండాలో నెలకొని ఉన్న సమస్యలను తీర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కదిలివచ్చేవిధంగా తమ కార్యాచరణ ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గుగులోతు మోతీలాల్, శ్రీను, రాజు, సురేష్, గోపి, బద్రు, నరేష్,జ్యోతి,లక్ష్మణ్ పాల్గొన్నారు.





# గ్రామాల ప్రగతిపై సమగ్ర సమాచార నివేదికలు రూపొందించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పంచాయతీ అవార్డులకొరకు జిల్లాలో జాతీయ బృందం పర్యటించనున్నందున గ్రామస్థాయిలో సాధించిన ప్రగతిపై సమగ్ర సమాచారం రూపొందించాలని అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాల సమాచారం, సంక్షేమ పథకాల సమాచార సేకరణపై సంబంధిత జిల్లా అధికారులు ఎంపీడీవోలకు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచారం కొరకు జిల్లాలోని 12మండలాలకు తొమ్మిది టీమ్స్ ఏర్పాటు చేసి 281గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండలానికి మూడు గ్రామపంచాయతీలను ఎంపికచేసి 130ప్రశ్నలను ఇస్తూ తగినట్లుగా సమాచారం ఏవిధంగా సేకరించాలో ఎంతవరకు నమోదు చేయాలో పూర్తిస్థాయిలో మండలస్థాయి అధికారులకు గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన పరిచారు. అలాగే పలుప్రాధాన్యత అంశాలపై వాస్తవాలను సేకరించాలని నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జడ్పీసీఈవో ఇన్‌చార్జి వసంత, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, వైద్యాధికారి ఎ.మహేందర్, పంచాయతీ అధికారి రంగాచారి, పౌరసరఫరాల అధికారి రోజారాణి, సంక్షేమశాఖ అధికారిణి జయంతి, వ్యవసాయశాఖ అధికారి వినోద్, సీపీవో ఇస్మాయిల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాస్, విద్యుత్‌శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో కష్టాల్లో ఇప్పట్లో తీరేనా ....?

జలగలంఛ వద్ద దిగబడిన ఇసుక లారీ

అడవిలో ఇరువైపులా నిలిచిన వాహనాలు

గంటల తరబడి ప్రయాణికులు ఇబ్బందులు

నిర్లక్ష్యం చేస్తున్న హైవేశాఖ అధికారులు

జిల్లా కలెక్టర్ సైతం పట్టించుకోకపోతే ఎలా ..?

తాడ్వాయి – పసరా మధ్యలో తప్పని రోడ్డు సమస్య

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
మారుమూల గ్రామాల నుండి అత్యావసర పనులమీద పట్టణాలకు వెళ్ళిన ప్రయాణికులకు పనులు తీర్చుకుని తిరుగు ప్రయాణంలో పసరా తాడ్వాయి మధ్యలో తరచుగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అడవిలో లారీ దిగబడితే గంటల తరబడి అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ కష్టాలు ఇప్పట్లో తీరేనా అని పలు గ్రామాల ప్రయాణికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయికు కూతవేటు దూరంలో గల జలగలంఛ వద్ద రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో ఇసుక లారీలు దిగబడడం మూలంగా ఇరువైపులా వచ్చే వాహనాలు నిలిచిపోతున్నాయి. శనివారం సాయంత్రం ఇసుక లారీలు దిగబడడం మూలంగా పసరా నుండి జలగలంఛ వరకు, తాడ్వాయి నుండి జలగలంఛ వరకు లారీలు, కార్లు, బస్సులు చిన్న చిన్న వాహనాలన్ని అడవిలో నిలిచిపోయాయి. రాత్రి 7 గంటల వరకు కూడా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అడవిలో ప్రయాణికులకు ఎటు వెళ్దామన్నా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ఆకలి వేసి అన్నం దొరకక దాహంతో అలమటించిపోయారు. పోలీసులు చొరవ తీసుకుని తాడ్వాయి తహసిల్దార్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. దిగబడిన లారీని బయటకు తీసే ప్రయత్నం చేశారు. వారం రోజులకు ఒకసారి వర్షాలు కురిస్తే ఇదేవిధంగా లారీలు దిగబడడం, వాహనాలు నిలిచిపోవడం, వారం రోజులకు ఒకసారి ఇలాంటి సంఘటన తరుచుగా జరుగుతుంది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు పలు దఫాలుగా కోరారు. అయినప్పటికి కలెక్టర్ సైతం పట్టించుకోకపోతే ఎలా ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయి నుండి పసరా మధ్యలో జలగలంఛ వద్ద రోడ్డు సమస్యను పరిష్కరించలేక పోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.






# పోడుకు అటవీశాఖ కొర్రి

ఏజెన్సీలో సాగుతున్న పోడు సర్వే

అటవీశాఖకు అడుగడుగునా ఆటంకాలే

స్పెషల్ ఆఫీసర్ అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నప్పటికి కిరికిరే

ప్రభుత్వ ఆదేశాలను ఫారెస్టు అధికారులు బేఖతరు

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
పోడు భూములు సర్వే చేసేందుకు అధికారులతో ఫారెస్టు అధికారులు గొడవ పడడం, సర్వే చేయనీయకపోవడం, కిరికిరి పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సర్వే సాగుతున్నది. తాడ్వాయి స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ మండలంలోని నార్లాపురం, బయ్యక్కపేట, మేడారం గ్రామాలను సందర్శించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులను పిలిచి ఆదివాసీ గిరిజనులు సాగుచేస్తున్న పోడుభూముల సర్వేను చేసేందుకు భూముల వద్దకు వెళ్ళారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము భూముల వద్దకు వచ్చామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళామని చెప్పారు. కానీ ఎలాంటి సమస్యను సృష్టించవద్దని కోరారు. అయినప్పటికి బీట్ అధికారులు, సెక్షన్ అధికారులు పదే పదే అడ్డుపడుతూ భూములను సర్వే చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారని, ఇది భావ్యం కాదని అన్నారు. ఇదేవిధంగా అడ్డుపడినట్లు అయితే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల లోగా గిరిజనులు సాగు చేస్తున్న భూములు జాబితాను రూపొందించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సునీల్‌కుమార్, బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం సరిత, పంచాయతీ కార్యదర్శి సునీత, బయ్యక్కపేట గ్రామస్తులు చందా పరమయ్య, కృష్ణారావు, చందా గోపాలరావు, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుడిపై దాడి చేసిన సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

దళిత సంఘాల ఆధ్వర్యంలో అట్టుడికిన మండల కేంద్రం

పోలీసుల జోక్యంతో శాంతించిన సంఘాల నాయకులు

**నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
దసరా పండుగ రోజు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో తాటికాయల సూరయ్య అనే దళితుడిపై స్థానిక సర్పంచ్ కడ్దూరి కట్టయ్య కులం పేరుతో దూషించడంతో పాటు మర్మాంగాలపై తన్ని గాయపర్చాడని ఆగ్రహం చెందిన దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని సర్పంచ్ కట్టయ్యను పదవి నుండి సస్పెండ్ చేయడంతో పాటు అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని శనివారం రాస్తారోకో నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల దుహంకారంతో దళితులపై దాడి చేసి గాయపర్చడంతో పాటు చెప్పడానికి వీలు లేని దుర్భషలాడని సర్పంచ్ కట్టయ్యపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వం సర్పంచ్ పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రమే గాక ఆయా గ్రామాల్లోని ప్రజా సంఘాలు దళిత సంఘాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన వ్యక్తం చేసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. దశలో మండల కేంద్రం ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అట్టుడిగిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, పోలీస్ సిబ్బంది దళిత సంఘాల వద్దకు చేరుకొని సంఘాల నాయకులతో మాట్లాడటంతో నాయకులు శాంతించారు. గత మూడు రోజులుగా సంఘాల ఆధ్వర్యంలో దళితుడిపై జరిగిన దాడికి నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గుండ్లపహాడ్‌లో....**

దసరా పండుగ రోజు గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన తాటికాయల సూరయ్య అనే దళితుడిపై స్థానిక సర్పంచ్ కడ్దూరి కట్టయ్య దాడి చేసి మర్మాంగాలపై గాయపర్చడంతో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం గుండ్లపహాడ్ గ్రామంలోని గ్రామస్తుల మధ్య విచారణ చేపట్టారు. అనంతరం బాదిత కుటుంబానికి అండగా ఉంటామని సంఘాల నాయకులు హామి ఇచ్చారు. ఇలాంటి దుస్సంఘటనకు పాల్పడిన సర్పంచ్‌పై అట్రాసిటి కేసుతో పాటు కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించి అనంతరం ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు బానోతు సంగులాల్, పీస్ ఫర్ ఆల్ నేషన్ స్వచ్ఛంద సంస్థ ములుగు సీఈవో సాల్మాన్ రాజు, నల్లబెల్లి ఎంపిటిసి జన్ను జయరావు, పొడేటి సాగర్, బొట్ల నరేష్, పరికి కొర్నెల్, బట్టు సాంబయ్య, రత్నం, సుధాకర్, ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు.



# దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మక అవసరం

### -విలేఖరుల సమావేశంలో

### ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మక అవసరమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బీజేపీ అరాచకాలను ఎదిరించేందుకు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్పు చేశారని, భారత ప్రధానిగా కేసీఆర్‌కు అన్ని విధాల అర్హుడేనని, తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచేందుకు బీజేపీ కుటిల యత్నాలు చేస్తున్నారని, తెలంగాణ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ పథకాలను కేసీఆర్ నాయకత్వంలో అమలు చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. తెలంగాణకు రావాల్సిన రూ.12 వేల కోట్ల నిధులను బీజేపీ విడుదల చేయకుండా అడ్డుకుంటుందని, దేశాన్ని అన్నపూర్ణగా మార్చే ప్రధాని కావాలని, కేసీఆర్ సంకల్పం గొప్పదని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బాదావత్ శాంతి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** సమాచారహక్కు రక్షణ చట్టం సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టీపీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. శనివారం వన్‌టౌన్ సీఐ సత్యనారాయణను కలిసి ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు రక్షణ చట్టంకు సంబంధించిన రాష్ట్ర బాధ్యుల నుంచి ఎటువంటి ఆదేశాలు లేనప్పటికీ పి.లక్ష్మీనారాయణ జిల్లా ఇంచార్జిగా, మహ్మద్ రియాజ్ జాయింట్ సెక్రటరీగా, రెహానా సంయుక్త కార్యదర్శిగా చెలామణి అవుతూ నకిలీ లెటర్ ప్యాడ్ తయారు చేయించి అధికారులను లెటర్‌ప్యాడ్ల ద్వారా ధరఖాస్తులు ఇస్తూ అధికారులను, సమాజాన్ని మోసం చేస్తున్నందున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ ఆదేశానుసారం తాను ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని, కానీ అసలు సంబంధం లేని వారు మోసాలకు పాల్పడుతున్నారని , ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రమేష్, పూనం పద్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానంతో భగవత్ సత్కార్యం జరుగుతుంది: ఎమ్మెల్యే

**పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



పేదలకు అన్నదానం చేస్తే భగవంతుని సత్కారం జరుగుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు., పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ షిరిడీ సాయిబాబా భజన మందిరంలో 5 రోజుల పాటు వైభవంగా జరిగిన షిరిడీ సాయిబాబా 104వ పుణ్యతిథి మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు ఏరారప్టఉ చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, డీసీఎంఎస్ వైస్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, బరపటి వాసుదేవరావు, మహిపతి రామలింగం, పూసల విశ్వనాథం, పాశం నాసరయ్య, గుడిపాటి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, వెలివెంటి సుబ్రహ్మణ్యం, ముత్యాలరమణమూర్తి, పాశం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## డీసీహెచ్ఎస్‌ను సన్మానించిన గిరిజన, బీసీ సంఘాల నాయకులు



**చంద్రుగొండ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలానికి చెందిన గిరిజన, బీసీ సంఘాల నాయకులు జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలను కాపాడారని కొనియాడారు. డీసీహెచ్ఎస్‌గా పదోన్నతి సాధించినందుకు శాలువ కప్పి సత్కరించారు. ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కేశవ్ నాయక్, మోహన్ నాయక్, బొర్రా సురేష్, కాక మహేష్, సున్నం సీతారాములు, ఓర్సు రామకృష్ణ పాల్గొన్నారు.

## అమ్మదయ ఉంటే అంతా శుభమే

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుందని, గ్రామాలు సస్యశ్యామలంగా, పాడిపంటలతో విరాజిల్లుతాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటర్మీడియట్ కాలనీలో మహకాంళి యూత్ కచ్చా రమేష్, దామరాపు వాసు, శెట్టిపల్లి సురేష్‌ల ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ ఉత్సవ కమిటీ తాటికొండ సురేష్, కేతగాని కృష్ణవేణిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, బూర్గుల విజయభాస్కర్, శనగ రాంచందర్‌లు పాల్గొన్నారు.

## మండలంలో పోడుభూముల సర్వే ప్రారంభం

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



మండలంలో పోడుభూముల సర్వే శనివారం ప్రారంభమైంది. బావోజీతండా, దూదియాతండా పంచాయతీల్లో పోడు భూములను సర్వే చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌బీవోలు, ఎఫ్ఆర్‌సీ కమిటీ మెంబర్లు పాల్గొని పంచాయతీల్లో రైతులు సాగు చేస్తునన భూములను సర్వే చేశారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు

**కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



పాత కొత్తగూడెం డబుల్‌బెడ్‌రూం ఆవరణలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ముగింపు అనంతరం బారీ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహజంచారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కేవీ రంగాకిరణ్, తహసీల్దార్ రామకృష్ణలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోములు, దొప్ప రామారావు, పసల రామకృష్ణ, ఈడుపుగంటి విజయకుమార్, జల్లారపు శ్రీనివాస్, చింతలచెర్వు శ్రీనివాసరావు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



రుద్రంపూర్ ఆటో యూనియన్ డ్రైవర్ అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో స్వర్ణదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆలయ కమిటీ వారిని వారు నిర్వహించినటువంటి తొమ్మిది రోజుల నవరాత్రులు, బతుకమ్మ జమ్మి పూజ, రావణాసుర వధ లాంటి అనేక కార్యక్రమాలను అభినందించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మోహన్‌రెడ్డి, నరసింగం, చిలుక రాజయ్య, సకినాల సమ్మయ్య, జక్కుల సత్య నారాయణ, గౌతం, గూడెల్లి యాకయ్య, శివరాం, బాచీ, శ్రీనివాస్, రమేష్, రవి, కన్నయ్య, రాఘవులు, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి

**కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**



పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదరభావాన్ని పెంపొందించేం దుకు వేదిక కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని పాత కొత్తగూడెంలో దేవీనవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, భూక్యా దస్రు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, జక్కుల రాములు, మురళి, రత్నకుమారి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# యమపాశాలుగా వాటర్ ట్యాంకులు

- కూలితే కానీ స్పందించరా...
- బిక్కుబిక్కు మంటూ బతుకుతున్న స్థానికులు
- ప్రమాదం అని తెలిసిన పట్టించుకోని అధికారులు
- కార్పోరేట్ సివిల్ అధికారులపై ప్రజల ఆగ్రహం

చుంచుపల్లి, అక్టోబర్ 8 – ప్రభాతవార్త:
జంట ట్యాంకుల పేరు చెప్పినా... స్థానికులు వాటిని చూసినా... అవి యమపాషాలుగా కనిపిస్తుండటంతో అవి ఎప్పుడు కూలుతాయో అని.. ఎంత మంది ప్రాణాలు గాల్లో కలుస్తాయోనని ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. బాబూక్యాంప్ పంచాయతీ పరిధిలోనరి జంట ట్యాంకుల పరిసర ప్రాంత ప్రజలు.. ఈ ట్యాంకుల సమీప వాసులు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ట్యాంకులు ఇప్పుడు నిరుపయోగంగా కూలే పరిస్థితిలో ఉనర్నారయి. అధికారులకు తెలిసినప్పటికి వాటిని కూల్చి







వేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకులు కూలి ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా ప్రమాదం అని తెలిసిన ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రాణాలు పోతే కానీ పట్టించకోరా.. ప్రమాదం అని తెలిసిన ఇంత నిర్లక్ష్యమా అంటూ కార్పొరేట్ సివిల్ అధికారులపై కన్నెర్ర చేస్తున్నారు స్థానికులు. పురాతన ప్రమాద భరిత కట్టడాలను కూల్చి వేయాలని ప్రభుత్వాలు పదేపదే చెప్పినా సింగరేణి కార్పొరేట్ అధికారులకు చీమ కుట్టినట్లైనా లేదు. ప్రమాదం జరిగితే స్పందించడం కంటే ఆ ప్రమాదాన్ని పసిగట్టి చర్యలు చేపట్టాల్సిన అధికార గణం ఈ ట్యాంకుల విషయంలో వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు తీరు శోచనీయం. ప్రమాదంగా మారిన ట్యాంకులపై నుంచి పెచ్చులు ఊడి పడుతుండటంతో ఆ ట్యాంకుల సమీప రహదారుల నుంచి వెళ్లే వాహనచోదకులు, పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. 60 సంవత్సరాల క్రితం కొత్తగూడెం కార్పోరేట్ ఏరియా పరిధిలోని బాబూక్యాంప్‌లో కార్మికుల సౌకర్యార్థం మంచినీటి ట్యాంకును ఇర్మించారు. ఈ ట్యాంకుల కాలపరిమితి ముగియడంతో వాటికి నీరు సరఫరాను నిలిపివేశారు. శిధిలావస్థకు చేరుకున్న ఈ ట్యాంకులను కూల్చి వేయాల్సిన అధి కారులు ఈ విష యాన్ని మర వటంతో ఇప్పుడు ఆ జంట ట్యాంకులు ప్రమాదానికి కేరాఫ్‌గా మారాయి. పిల ల్లర్ల వద్ద రాడ్‌లు తేలి మరింత ప్రమా దం పొంచి ఉండటంతో ఈ ట్యాంకుల సమీపంలో నివా సముంటున్న స్థాని కులు కాలం వెళ్లదీస్తున్నారు. ట్యాంకులు కూలితే భారీగా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే సింగరేణి ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ట్యాంకులను కూల్చివేయించాలని ప్రజలు వేడుకంటున్నారు.

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## వెళ్లి రావమ్మా..

### -అంబురాన్నంటిన శ్రీమహాలక్ష్మీ అమ్మవారి నిమజ్జనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం దక్షిణవైపు గల బ్రాహ్మణవీధిలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను అంగ రంగవైభవంగా జరిగాయి. శ్రీమహాలక్ష్మీ అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. శ్రీమ హాలక్ష్మీ అమ్మవారు శరన్నవరాత్రులలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ముందు అనేకమంది మహిళా భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ అలంకార తంతును మురళీకృష్ణమాచార్యులు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా మణి, అశోక్, భార్గవ్, అనిల్, అరుణ్, సత్తి, హరీష్, రామకృష్ణ, సాయి, లక్ష్మణ్‌లు వ్యవహరించారు. కాగా శనివారం అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అంబురాన్నంటింది. అనేక విద్యుత్ కాంతులు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ సాగింది. ఊరేగింపుగా వెళ్తున్న అమ్మవారిని భక్తులకు దర్శించుకుని పునీతులయ్యారు. వెళ్ళి రావమ్మ అంటూ భక్తులు తమ కోరికలను కోరుతూ ఘనంగా సాగనంపారు. ఊరేగింపు అనంతరం శ్రీమహాలక్ష్మీ అమ్మవారి గౌతమీనది ఒడికి చేరింది.

## న్యాయమూర్తి ఉపేందర్‌రావుకు ఘన సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జాబిశెట్టి ఉపేందర్ రావును భద్రాచలం న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జాబిశెట్టి ఉపేందర్ రావు శనివారం భద్రాచలం వచ్చిన సందర్భంగా పలువురు భద్రాచలం న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన గతంలో భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ నందు ఏపీపీగా పని చేశారు. తర్వాత జూనియర్ సివిల్ జడ్జిగా మంచిర్యాలలో పదవీ బాధ్యతలు నిర్వహించారు. వరంగల్ సిటి సివిల్ కోర్టులో, తొర్రూర్‌లో న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వరంగల్ సీనియర్ సివిల్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు, భువనగిరి జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి నాగేశ్వరరావు, హై కోర్ట్ న్యాయవాది పివి.కృష్ణమాచారి, స్థానిక న్యాయవాదులు షేక్ అక్తర్, ముత్యాల కిషోర్, పామరాజు తిరుమలరావు, సాధనపల్లి సతీష్, పల్లంటి ప్రవీణ్ కుమార్, యల్లమందల జగదీష్, రఘుకుమార్ పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం, జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారిల సంయుక్త ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించే కార్యక్రమం చేపట్టారు. మండలంలో క్షయవ్యాధితో బాధ పడుతున్న 57 మందిని గుర్తించారు. వారికి నిర్ధేశించిన పౌష్ఠిక ఆహార పదార్థాల కిట్స్, వంట సామాగ్రి కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్‌తమిళ్‌సై సౌందరాజన్ ఆదేశాల మేరకు, ప్రధానమంత్రి టిడి ముక్త భారత్ అభిమాన కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం ఈ కార్యక్రమం నిర్వహించారని, టిబి వ్యాధితో బాధపడుతున్న వారిని ఆరునెలలు క్షయవ్యాధి మందులను క్రమం తప్పకుండా వాడాలని, పౌష్ఠిక ఆహార పదార్థాలు వాడిన యెడల పూర్తిగా క్షయవ్యాది నివారణ జరుగనని రోగులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోళ్ళ శ్రీనివాస్ అదనపు జిల్లా క్షయ నివారణ అధికారి, వై.సూర్య నారాయణ, డాక్టర్ భానుప్రసాద్, జి.రాజరెడ్డి, టి.సిద్ధులు, డాక్టర్ లోకేష్ కుమార్ –సురక్ష హస్పిటల్, డాక్టర్ నరసింహరెడ్డి, రవి, సోమయ్య ప్రోగ్రాం సమన్వయ్య కర్త పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షల విజయోత్సవ సభను విజయవంతం చేయండి -జేఏసీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శనివారంకు 51వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో జేఏసీ కన్వీనర్ కే.వీ.రమణ, కుంజా వెంకటరమణ, గనెబోయిన కోటేశ్వరి, సీఐటీయూ నాయకులు బర్ల తిరుపతిరావు, పీ.అమరావతి, గనెబోయిన ఉమా, వెంకమ్మ, బుర్ర సోవమ్మ, మారపాక ముత్తమ్మ, వేల్పుల వెంకటేశ్వర్లు కూర్చున్నారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కే.వీ.రమణ మాట్లాడుతూ .. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల సాంకేతిక నిపుణులు, ఇరిగేషన్ అధికారులు అభ్యంతరాల మేరకు పోలవరం బ్యాక్ వాటర్ సమస్యలపై సీడబ్ల్యూసీ, ఏపీ ఆధ్వర్యంలో ఒక సంయుక్త కమిటీని నియమించి ఉమ్మడి సర్వే నిర్వహిస్తామని సీడబ్ల్యూసీ పేర్కొనడాన్ని సాగతిస్తున్నామని అన్నారు. 51 రోజులుగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తూ వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వాల దృష్టికి సమస్యను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా ఈ సమస్యను పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమస్యను అసెంబ్లీలో కూడా ప్రస్తావించడం జరిగింద న్నారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున నిపుణుల కమిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సీడబ్ల్యూసీ సమావేశంలో గట్టిగా వాదనలు వినిపించి పోలవరం బ్యాక్ వాటర్ ముంపు తీవ్రతను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారని హర్షం వ్యక్తం చేశారు. అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాల ఫలితంగా భవిష్యత్తులో బూర్గంపహాడ్ మండ లాన్ని పోలవరం ముంపు మండలంగా గుర్తించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఖచ్చితంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వస్తుందనే నమ్మకంతో సోమవారం మండల కేంద్రంలో విజనయోత్సవ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విజయోత్సవ సభలో అఖిలపక్ష జేఏసీ నాయకులు, కుల సంఘాలు, మహిళా సంఘా లు, రైతు సంఘాలు,మైనార్టీ సంఘా లు, ఆటో యూనియన్ సంఘాలు, వర్తక సం ఘం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# ప్రభుత్వాధికారులా... అధికార పార్టీ తొత్తులా

**-చట్టానికి విరుద్ధంగా భార్యభర్తల విధులు**
**-ఒకే ప్రాంతంలో రెవెన్యూ లా అండ్ ఆర్డర్**
**-తక్షణమే సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను బదిలీ చేయాలి**
**-జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి సురేష్**



**రఘునాథపాలెం అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా విధులు నిర్వహించకుండా సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలం కామంచికల్ గ్రామంలో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం గ్రామీణ సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ చట్టాన్ని అతిక్రమిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారుల మాదిరి కాకుండా అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం శోచనయీమన్నారు. ఒకే ప్రాంతంలో రెవెన్యూ లా అండ్ ఆర్డర్ కింద పనిచేస్తున్న భార్యభర్తలు చట్టబద్ధంగా కాకుండా, చట్టానికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న తీరు పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. రూరల్ మండలంలో సిపిఐ నాయకులు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సదర్భంలో ఇటీవల జరిగిన హత్యను ఉదహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రూరల్ సిఐ శ్రీనివాస రావు చట్ట వ్యతిరేక కార్యకలాపాల మీద ఈ నెల 10న అక్కడ పోలీస్ స్టేషన్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలలో రూరల్ మండలానికి వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావులపై ఘాటు వ్యాఖ్యలు చేసినందుకు వారి మీద సిఐ కేసులు బనాయించడాన్ని ఆయన పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. అధికార పార్టీకి చెందిన కొంత మందికి వత్తాసు పలుకుతూ మాట్లాడుతున్న సిఐ వ్యవహారశైలి అప్రజాస్వామిక చర్య అన్నారు. ఈ నెల 10వ తేదీన జరుగనున్న ధర్నా, ఆందోళనకు పిలుపు ఇచ్చిన జిల్లా సిపిఐ కమిటీ ప్రకారం పెద్ద ఎత్తున సిఐ బదిలీ కోరుతూ సిపిఐ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు తరలి రావలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, పుచ్చకాయల కమలాకర్, హనుమంతు రాము, యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఉసికల రవి, షాహేన్,అనంతు శారద, జంగాల ఉపేందర్, దాసరి సత్యనా రాయణ, మేదరమెట్ల వెంకట నర్స య్య, కొనకొండ్లవాసు, మాసార రాధ, గంద్ర భరత్, నువ్వుల వెంకట క్రృష్ణారావు, మడు పు జోగాచారి, బొప్పి నాగేశ్వరరావు, చెరుకూరి ఉపాధి, గంద్రలక్ష్మి, కాళంగి మోహన్‌రావు, కృష్ణ,నువ్వుల మోహన్‌రావు, బొప్పి గాంధీ పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ ప్రభాతవార్త అక్టోబర్ 8:** గాన గంధర్వుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్స వాలలో భాగంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూనిట్ అధ్యక్ష, కార్య దర్శులు ఆదిరాజు పురుషోత్తమరావు, దార సత్యనందంలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వర్ధమాన గాయకులు పాల్గొని వారి గానామృతంలో ప్రేక్షకులను రంజింపచేస్తారని చెప్పారు. భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి ప్రేక్షకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వరంగల్ క్రాస్‌రోడ్ సబ్ స్టేషన్ పరిధిలో గుర్రాలపాడు1, 2 ఇండస్ట్రియల్ ఫీడర్లు, గుర్రాలపాడు సబ్ స్టేషన్ పరిధిలోని చిన్న వెంకటగిరి, గుర్రాలపాడు ఇండస్ట్రియల్ ఫీడర్‌లలో లైన్లలో పనిచేస్తున్నారు. కావున ఇట్టి పరిదిలోని తెల్దారుపల్లి, గుదిమళ్ళ, చిన్న వెంకటగిరి ఇండస్ట్రీలలో గుర్రాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఉంటుంది. వినియగదారులు గమనించి సహకరించాలని ఏవో కోరారు.

## సోయం వీరస్వామి స్పూర్తి నేటి తరానికి ఆదర్శం



**-కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి**
**-మాజీ ఎంపీ మిడియం బాబురావు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** సోయం వీరస్వామి స్పూర్తి నేటి తరానికి ఆదర్శమని, నేటి యువత వీరస్వామి స్పూర్తితో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయాలని మాజీ ఎంపీ మరియు సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు అన్నారు. మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన సీపీయం పార్టీ సీనియర్ నాయకులు సోయం వీరస్వామి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వీరస్వామి స్మారకస్థూపాన్ని మాజీ ఎంపీ డా.మిడియం బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన సోయం వీరస్వామి సంస్మరణ సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా మిడియం బాబురావు మాట్లాడుతూ .. సోయం వీరస్వామి మృతి సీపీయం పార్టీకి తీరని లోటని, ఏజెన్సీలో సీపీయం పార్టీలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై వీరస్వామి అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని కొనియాడారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీయం పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని చెరు పల్లి, భీమవరం, తదితర గ్రామాలలో త్రిఫేస్ విద్యుత్ నిర్మాణానికి రైతుల పక్షాన పోరాటాలు చేశారని, సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవ రపు కనకయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, యల మంచి రవికుమార్, సరియం కోటేశ్వరరావు, యలమంచి వంశీకృష్ణ, కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మ, మర్మం చంద్రయ్య, యల మంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్, మారాయి గూడెం సర్పంచ్ తొడెం తిరుపతిరావు, ఎంపీటీసీ పెనుబల్లి సీతమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నిత్యాన్నదానికి భారీ విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బోయపాటి వెంకట సుబ్బయ్య, సుబ్బమ్మల జ్ఞాపకార్ధంగా వారి కుమారులు బోయపాటి సీతారాంజనేయులు బోయపాటి శ్రీమన్నారాయణలు రూ.5లక్షల విరాళాన్ని దేవస్థాన కార్యక్రమానికి బి.శివాజీకు అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన దర్శనం అనంతరం ఈ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థాన వేదపండితులు అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద



వితరణ గావించారు.



## ఘట్టమనేని ఇందిరాదేవి సంస్మరణార్థం అన్నదానం

**ప్రభాతవార్త, అక్టోబర్8 ప్రభాతవార్త:** సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ సతీమణి, మహేష్‌బాబు తల్లి ఘట్టమనేని ఇందిరాదేవి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. శనివారం ఖమ్మం నగరంలోని గోపాలపురంలో శ్రీశ్రీ సర్కిల్‌లో జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్‌బాబు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిఏ చిరుమామిళ్ళ రవి కిరణ్,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పర్పొరేటర్ కూరాకుల వలరాజులు హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్‌బాబు మాట్లాడుతూ.. ఇందిరాదేవి మన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముసలిమడుగు గ్రామ వాసులు కావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు, జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి, నగర అధ్యక్షులు మునగాల బాలు, నగర కన్వీనర్ పులిపాటి సంపత్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా రాంనారాయణ,రవీంద్ర శేషు ఎన్నిక

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే -ఐజేయు)జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కట్టెకోల రాంనారాయణ, అమరవాది రవీంద్రశేషు ఎన్నికయ్యారు. ఇటీవల వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న రాంనారాయణ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పనిచేస్తున్నారు. అదే విధంగా మరో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రవీంద్రశేషు గత మూడు దశాబ్దాలుగా పత్రిక రంంలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకేటశ్వరరావు, నగర అధ్యక్షులు మైసా పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, కనకం సైదులు, అప్పారావు, జాకీర్,శ్రీనివాస్, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాటేటి వేణుగోపాల్ తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

## పివోడబ్ల్యూ రాష్ట్ర సభలకు బయలుదేరిన జిల్లా మహిళా ప్రతినిధులు

**కార్పొరేషన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



అక్టోబర్ 8,9 తేదీలలో నారాయణపేటలో జరిగే పివోడబ్ల్యూ రాష్ట్ర ఏడవ మహాసభలకు ఖమ్మం జిల్లా నుండి వంద మంది ప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. బృందంలో జిల్లా అధ్యక్షులు గోకినపల్లి లలిత, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మంగతాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరో మణి, సహాయ కార్యదర్శి టి. ఝాన్సీ, జిల్లా కోశాధికారి డి.శిరీష, నాయకులు చైతన్య, అరుణ, వసుమతి, లలిత, జి.సరోజిని, షహన్ పాల్గొన్నారు.




# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించకుండా మోసం

**సీపీఐ జాతీయ మహాసభలకు సింగరేణి కార్మికులు తరలి రావాలి**

**ఏఐటీయూసీ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్8:*

సింగరేణి సంస్థ 2021-22 వాస్తవ లాభాలు ప్రకటించకుండా కార్మికులను మోసం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు.



ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 నందు జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.1600 కోట్ల బకాయిలను రద్దు చేశారన్నారు. గోదావరి వరదలకు రూ.1000 కోట్లు, మెడికల్ కాలేజీలకు రూ.500 కోట్లు కంపెనీ సొమ్ము కేటాయించడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్, కంపెనీ లాభాల్లో వాటా సాధించి పెట్టింది ఏఐటీయూసీ అన్నారు. అనుక్షణం సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. ఈ నెల 14నుంచి విజయవాడలో జరగనున్న సీపీఐ జాతీయ మహాసభలకు సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, నజీరుద్దీన్‌బాబా, ఎంవి రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, డి.మల్లేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్8:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కరోనాతో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు మధుసూదన్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ.15లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు శనివారం డీజీఎం (కేసీహెచ్‌పీ) సురేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఎస్డీ నాసర్ పాషా, పంగ రాజేశ్వరీ, సంజీవరావు, వీరభద్రం, లక్ష్మీనారాయణ, భద్రం, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, జానయ్య, సుబ్బారావు, లింగయ్య, కృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేకు రైతులు సహకారం అందజేయాలి

*మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు*



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్8: అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పోడు భూముల సర్వే కార్యక్రమానికి పోడు రైతులు పూర్తి సహకారం అందజేయాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని తోగ్గూడెం గ్రామంలో నిర్వహించిన పోడు భూముల సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన ఆదీవాసీ ప్రజల పట్ల ప్రత్యేక అభిమానంతో గత అనేక ఏండ్లుగా సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం సహసోపేతమైనదని అభివర్ణించారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న సన్న, చిన్నకారు గిరిజన రైతులకు ప్రభుత్వ నిర్ణయం సువర్ణ అవకాశం అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో అధికార యంత్రాంగానికి పోడు భూముల రైతులు సంపూర్ణ సహకారం అందింస్తే భూములకు పట్టా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొగ్గం రజిత, ఫారెస్టు బీట్ ఆఫీసర్ ధనుంజయ, కార్యదర్శి విజయకుమార్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్8:*

సాగులో ఉన్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన శనివారం రేగుల గండి గ్రామంలో జరిగిన పోడు సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అర్హులందరికి పట్టాలు ఇవ్వాలన్నారు. మణుగూరు మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో వేసిన అటవీ హక్కుల కమిటీలను రద్దు చేయవద్దన్నారు. శాటిలైట్ మ్యాప్‌ల పేరిట గిరిజనులను వేధించడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. పోడు సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండి రమేష్, గుండి భీమయ్య, వీరయ్య, మడకం దేవయ్య, దేవ తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల వ్యాపారులపై పోలీసులకు ఫిర్యాదు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్8:*



మణుగూరు పట్టణంలో కూరగాయల వ్యాపారులు పాట కొట్టు పేరుతో కూరగాయలు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కర్నె రవి మణుగూరు సీఐకి ఫిర్యాదు చేసినట్లు శనివారం తెలిపారు. మణుగూరులో కూరగాయల వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుతున్నారని, వ్యాపారులపై చర్యలు తీసుకుని ధరలు నియంత్రణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## వృద్దులకు అండగా ఆసరా పింఛన్లు

*రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



వృద్దులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు అండగా ఉంటున్నాయని జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మైలారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరి చేసిన నూతన ఆసరా పింఛన్ డబ్బులను స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, స్థానిక ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గ్రామ పార్టీ అద్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు అశ్రఫ్‌పాషా, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, ముక్య నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం రామయ్య సతీమణి మాణిక్యం (50) గత కొన్నిరోజులుగా క్యాన్సర్ వ్యాదితో బాదపడుతుండగా. అదే గ్రామానికి చెందిన యూత్ సభ్యులు దారి ఖర్చుల కోసం ఆమెకు రెండు వేలరూపాయలు ఆర్థిక సహయం అందజేశారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గొగ్గలి కృష్ణ, కొమరం కాంతారావు, దుర్గం సంజీవ తధితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



మండలంలోని పరికేడు గ్రామానికి చెందిన అబ్బోజ్ నందయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగిశెట్టి రాజు, తెరాస నాయకులు బాషబోయిన సుధాకర్, చిన్న సుధాకర్, నాగయ్య, మాజీఎంపిటిసి కంది ప్రభాకర్, ముత్తోజు నాగేంద్రచారి పాల్గొన్నారు.

# ఆటవీ సంరక్షణ నియమాలు రద్దు చేయాలని ర్యాలీ



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** అటవీ భూమిలో నిక్షిప్తిమైన విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని ఎన్డీ అధ్యర్యం శనివారం ర్యాలీ నిర్వహించారు. అన్నారు.ఈ సందర్భంగ ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు,ఎన్డీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావ మాట్లాడారు.అటవీ ప్రాంతంలో దాదాపుగా 80 రకాల విలువైన ఖనిజాలు నిక్షిప్తిమై ఉన్నాయన్నారు.వీటి వెలికి తీసేందుకు కుట్ర పన్నిన కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులను అడవి నుంచి గెంట్టివేసేందుకు వారికి మావోయిస్టులతో సంబంధాలను అంటగడుతూ వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు.అటవీ ప్రాంతాన్ని కార్పొరేట్ సంస్థల అధిపతులైన అంబానీ,అదానీలకు అప్పగించేందకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.లక్షల కోట్ల రూపాయలను వెచ్చించి బిజేపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోని వచ్చిన ఈ సంస్థలకు మేలు చేసేందుకు అటవీ సంరక్షణ నియమాళిని తెరపేకి తీసుకోని వచ్చిందన్నారు.ఈ నియమాలు అమలులోకి తీసుకోని వస్తే దేశవ్యాప్తింగ దాదాపుగ 40 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారన్నారు.వీరిలో అడవినే నమ్ముకున్న 12 కోట్ల మంది ఆదివాసీ,గిరిజనలు రోడు ్డపాలైతారన్నారు.దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మురును అడ్డుపెట్టుకోని ఆదివాసీ,గిరిజనులు సమాధి చేసేందుకు ఆటవి నియమాలకు చట్టబద్దత తీసుకోని వచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు.దీన్ని వ్యతిరేకిస్తు ఈ నెల 14 గుండాల మండలంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు దేశవ్యాపితంగ ఉన్న అన్ని వర్గాలకు చెందిన నాయకులు పాల్గొంటారన్నారు.ఈ బహిరంగ సభకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు.ఈ కార్యక్రమంలో కొక్కు సారంగపాణి,బట్టు ప్రసాద్,సత్యం,కొరం సత్యనారయణ, నరేష్,ఈసం మంగన్న, చింరజీవీ, లాజర్,రమేష్, సుభద్ర,సత్యం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో అధికారి పనితీరుపై భగ్గుమంటున్న సంఘాలు

**- పండుగ రోజు గిరిజన వసతి గృహంలో దావతులు**

**- గత రెండురోజుల నుండి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ అధికారి బాగోతం**

**- పోలీస్ స్టేషన్‌లో సంఘాల నాయకులు ఆ అధికారిపై ఫిర్యాదు**

**- కేసును విరమించుకోవాలని ఒత్తిడి చేస్తున్న సిబ్బంది**

***మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*** గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో ఈ నెల 5న దసరా పండుగ రోజు వసతి గృహానికి ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంటు సోమా నాయక్ అనే వ్యక్తి కొంతమంది సిబ్బందితో మాంసాహారంతో దావతు చేసుకున్నట్లు స్వయంగా లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడా రమేష్ అనే వ్యక్తి ఫోటోలు తీయడమే కాకుండా సోమా నాయక్, రమేష్‌ల మధ్య వారి భాషలలో ఆసక్తికరమైన దుర్భాషణలు చోటుచేసుకున్నట్లు గత రెండురోజుల నుండి సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సంఘటనపై వెంటనే సంఘ నాయకులు రమేష్ అనే వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో తనను అవమానించే విధంగా అధికారి సోమా నాయక్ దుర్భాషలాడాడని అతనిపై ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ విషయంపై కొన్ని సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును విరమించుకోవాలని ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపాన ఉన్న బాబాగుట్ట ప్రాంతంలో జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహాల్లో జరిగిన అసాంఘీక కార్యకలాపాలపై ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.



# స్వరాష్ట్ర సాధన కోసం బంజారులు ముందుండి పోరాడారు

**- లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్**

***మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*** ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం లంబాడ గిరిజనులు నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో అనేక ఉద్యమాలలో ముందుండి పోరాడిన బంజారుల సమస్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిషా ్కరం చూపాలని లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన తొలి మలి దశ ఉద్యమాలలో కూడా బంజారులు ప్రధాన భూమిక పోషించారని ఆనాడు దివంగత ఇందిరాగాంధీ ఎస్టీలుగా గురి ్తంచడం జరిగిందని అనంతరం సోనియా గాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృషితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసుకోవడం జరిగిందన్నారు. సంఘ జాతీయ వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి తండాలను గ్రామ పంచాయితీలుగా, 10 శాతం రిజర్వేషన్ సాధించుకున్నామన్నారు. రాహుల్ గాంధీ యాత్రకు మా జాతి ముద్దు బిడ్డ అయిన తేజావత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో ఈ నెల 24న తెలంగాణకు వస్తున్న క్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాలు ఘనస్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, బోడ రవి నాయక్, బాలాజి, ఆంగోతు హంక్లి, రాధా, బద్రి, కాంతి, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మభిక్షం స్ఫూర్తితో ముందుకు సాగాలి

***కురవి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*** గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు ధర్మభిక్షం స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని గీత పనివార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఒక ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర గీత పనివార సంఘం 10వ మహాసభను దొంతు రామ్మూర్తి, చిర్రా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ నిజాం పరిపాలనలో దేశాన్ని కాపాడిన, తాడిచెట్లు గీసేవారికే తాడు అనే నినాదంతో గీత పనివార హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ధర్మభిక్షం అని అతని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వాలు గీత కార్మిక సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి తాటి వనాన్ని ఏర్పాటుచేయాలని, గౌడ కులస్తులకు గీతబంధు అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు గౌడ్, పోగుల శ్రీనివాస్ గౌడ్, బి. విజయ సారధి, నాగభూషణం, కోటయ్య, ముత్యం వెంకన్న, పుల్లయ్య, రమేష్, సతీష్, నవీన్, రాజన్న, పాల్గొన్నారు.




## కోల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలి : జీఎం



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** సింగరేణి స్థాయిలో సత్తా చాటిన మన కార్మిక క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీల్లో సైతం సత్తా చాటీ సింగరేణి పేరు ప్రఖ్యాతలను పెంచాలని ఇల్లందు ఏరియా జీఎం షాలెం రాజు క్రీడాకారులకు పిలుపు నిచ్చారు.శనివారం బహుమతుల ప్రదానోత్స కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు.గత రెండు రోజులుగా 24 ఏరియా వైసీఓఏ క్లబ్‌లో నిర్వహిస్తున్న కంపెనిస్థాయి క్యారమ్స్,చెస్ అన్ని ఏరియాల నుంచి వచ్చిన క్రీడాకారులు వారి ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు.గెలుపు,ఓటములు సర ్వ సాధారణమైనప్పటికి ఎవరు గెలుపొందిన మన సంస్థకే పేరు వస్తుందన్నారు.ఇక్కడ ప్రతిభను చాటి క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు.అనంతరం క్యారమ్స్,చెస్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఓటు జీఎం శ్రీనివాసు,ఏజీఎం గిరిధరరావు,గేమ్స్ కోర్డినేటర్ డీజీఎం పర్సనల్ జీ.వి మోహన్‌రావు,శ్రీహరి,కృష్ణ,గురి ్తంపు సంఘం వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్,కోర్డినేటర్ సుందరరాజు,జాన్‌వెసీ ్ల,క్రీడా సమన్వయకర్త డి. శ్రీనువాసరావు,క్రిడాకారాలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన సోలార్ జీఎం



**ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:** ఇల్ల ్ందు సింగరేణి ఏరియా పరిధిలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను సోలార్ జీఎం జానకీరామ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగ సోలార్ ప్యానల్‌స,కేబుల్స్,ఇన్వర్టర్ రూమ్స్‌ను పరిశీలించారు. ఎప్పటికి కప్పుడు పా ్లంట్‌ను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్లాంట్ కింద గడ్డి పెరగుకుండా చూడాలని,మాడ్యులర్స్‌ను క్లినింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జీఎం షాలెం రాజు,ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు,అధికారులు నర్సి ంహారావు,పవన్‌కుమార్,నీర నాయక్,సాయికుమార్,శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబ్ జైల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్ జైల్ పరిధిలో ఉన్న విద్యుత్‌ఫీడర్ పరిదిలో మరమ్మతులు చేయనున్నట్లు ఈ కారణంగ నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహన్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖాధకారులు తెలిపారు.గోవింద్ సెంటర్ నుంచి మహబుబాద్ రోడ్డుకు ఇరువైపుల ,ఎంఆర్ఓ కార్యాయంల ఏరియా,సబ్‌జైల్ బస్తీ,స్టేషన్‌బస్తీ,రైల్వేగేట్,రాజీవ్‌నగర్ తండా పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందన్నారు.ఈ అంతారాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

## మాజీ సర్పంచ్ మృతి

***మరిపెడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ శనివారం పద్మ (48) మృతి చెందింది. మండలంలోని ఉల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మర్థోజు పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

### వైభవంగా శోభాయాత్ర

### ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

గత 10 రోజులుగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 47వ శరన్నవరాత్రి ఉత్సవాలు పురష్కరించుకొని ఏర్పాటు చేసిన అమ్మవారి నిమజ్జన మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు పురష్కరించుకొని వివిధ రకాల వేషధారణలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో, తీన్మార్ డ్యాన్సులతో, బాణసంచా కాల్చుతూ కోలాహలంగా పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. యువత నృత్యాలతో అలరించారు. అనంతరం అమ్మవారిని అంకమ్మచెరువు వద్ద నిమజ్జన వేడుకను కన్నులుపండువగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.







# అకాల వర్షంతో కూలిన పూరిగుడిసె

### నేలవాలిన బీర పంట

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని పాపిడిగూడెం గ్రామంలో తాటిఆకుల ఇల్లు కూలిపోయింది. వార్షలు పడుతున్న క్రమంలో గోడలు నాని కూలిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న ఊట్లపల్లి పంచాయతీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా వర్షాలతో పాటు శుక్రవారం రాత్రి ఈదురు గాలలు కూడా వచ్చిన నేపథ్యంలో మండల పరిధిలోని మొద్దులగూడెంతో ఓ రైతుకు చెందిన బీర తోట నేలమట్టమైంది.





## పాకలగూడెంలో ఆరోగ్య శిబిరం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాకలగూడెం గ్రామంలో అశ్వారావుపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యులు రాందాస్ ఆధ్వర్యంలో 32 మందికి వివిధ రకాల ఆరోగ్యపరీక్షలు చేసి మందులు పంపణీ చేశారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది విజయలక్ష్మి, సత్యనారాయణ, జయలక్ష్మి, ఎంటిఎస్ విజయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# పామాయిల్ రైతులకు న్యాయం చేయాలి

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరాలు మారిన రైతు తలరాతలు మాత్రం మారడం లేదని అన్నారు. ప్రభుత్వం పామాయిల్ సాగు చేయండి అధిక సంఖ్యలో అనిచెబుతూనే దానికి తగ్గ సామర్ధ్యం గల ఫ్యాక్టరీలను నిర్మించలేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవ డానికి ఇది నిదర్శనమని అన్నారు. రైతులు గెలలను తీసుకువచ్చి రోడ్డు మీదే రోజుల తరబడి నిద్రచేయడం వలన రవాణా ఖర్చులు పెరుగు తున్నాయని అన్నారు. అంతే కాకుండా కర్మాగారంలో గెలలను గ్రేడింగ్ చేస్తున్నారని, రేటు తక్కువగా చూపిస్తున్నారని అన్నారు. వెంటనే కర్మాగారాల సామర్థ్యాలను పెంచాలని, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, మాజీ జెడ్పీటిసి అంకత మల్లిఖార్జునరావు, ఓబిసి జిల్లా అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, జల్లిపల్లి దేవరాజ్, బండారు మహేష్ పాల్గొన్నారు.






## పొంగులేటిని సత్కరించిన ఆదివాసీలు



*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 8 ప్రభాతవార్త :*

కొమరంబీమ్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వివిద పార్టీలకు చెందిన ఆదివాసీ నాయకులు శాలువాతో సత్కరించారు. వారిలో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, మాజీ యంయల్ఏ, కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, వైయస్సార్‌టిపి జిల్లా అధ్యక్షుడు సోయం వీరభద్రం, టిఆర్‌యస్ నాయకుడు జారె ఆదినారాయణ, టిడిపి అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, వైస్‌ఆర్‌టిపి జిల్లా అధికార ప్రతినిధి పెనుబల్లి రమేష్ స్థానికులు ,అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మహిళలు ఉన్నారు.

## మాజీ ఎంపికి బాధితుల వినతి



*దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ శివారులో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పలువురు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపి మండల పర్యటనకు వచ్చిన నేపథ్యంలో వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. ఏడు నెలల క్రితం 120మంది గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుండగా మాకు మంచినీళ్ళు అడ్డుకున్నారని దీంతో 15రోజులుగా తాము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఎండనక, వాననక కష్టపడి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే ఉపసర్పంచ్ తన అనుచరులను ఉసిగొల్పి పాకలు పీకేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. కాగా దీనికి స్పందించిన ఆయన మీరు భయపడవద్దని, మీకు మంచినీరు అందేలా చూస్తానని, పాకల జోలికి రాకుండా నేను ఏర్పాటు చేస్తానని తెలిపారు. అదే విధంగా మస్తాన్‌బీకి, కోర్స నాగేంద్రలు కూడా తమ ఇంటిసమస్యపై వివరించగా న్యాయంచేస్తానని పొంగులేటి వారితో తెలిపారు.

## నేడు పామాయిల్ రైతు సంఘ నూతన కమిటీ ఎన్నిక

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

నేడు మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ పామాయిల్ రైతు సంఘ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించనున్నారు. అశ్వారావుపేటలోని గిరిజన భవన్‌లో ఉదయం 10గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతులందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నూతన రైతు కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అదే విధంగా పామాయిల్ రైతుల సమస్యలపై చర్చ జరుగుతుందని తెలిపారు. కావున పామాయిల్ రైతు సోదరులు హాజరై విజయంతం చేయాలని పామాయిల్ ఫార్మర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కోరారు.

# నేటితో ముగియనున్న కోటమైసమ్మ జాతర

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 8*</u>

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతి పెద్దగా జాతరగా బావించే కోటమైసమ్మ జాతర శనివారం 4వ రోజుకు చేరుకుంది. దసరా రోజున ప్రారంభమైన ఈ జాతర ఈనెల 9వరకు కొనసాగుతుంది. గత రెండు రోజులుగా



కురుస్తున్న భారీ వర్షాలు శుక్ర, శనివారాల్లో తగ్గు ముఖం పట్టడంతో వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు కాగా ఆదివారంతో ముగియనున్న ఈ జాతరకు సంబంధించి హుండీ లెక్కింపు ప్రక్రియ సోమవారం నిర్వహించనున్నట్లు ఎండోమెంటు ఇవో వేణుగోపాలాచార్యులు తెలిపారు. జాతరకు వచ్చిన ప్రజలు అమ్మవారిని దర్శించుకుని వినోద కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జాతర



ప్రాంతంలో శానిటేషన్ ప్రక్రియ, మంచినీటి సౌకర్యాన్ని ఆలయ నిర్వాహక కమిటి ఎప్పటికపుడు పర్యవేక్షిస్తుంది. జాతరకు సంబందించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఇవో వేణుగోపాలాచార్యులు పర్యవేక్షణలో విస్తృతమైన ఏర్పాట్లు చేసిన ఫలితంగా జాతర ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. కాగా ఆర్ అండ్ బి రహదారి మార్గం నుండి కోటమైసమ్మ ఆలయం వరకు గల కిలోమీటర్ రహదారి మార్గం కంకరతేలి గుంతల మయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎర్పడ్డాయి. ఈ దేవాలయానికి ప్రతి ఏడాది ఎంఎల్ఏతో పాటు మండల అధికారులు పర్యటనలు జరుపుతున్నా రహదారి మార్గం పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. లక్షలాది మంది భక్తులు జాతర సమయంలో తరలివస్తుండటంతో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ట్రాఫిక్ నియంత్రణ చేయడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ జాతర సమయంలో సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, పర్యవేక్షణలో పోలీసు బృందం



తీసుకున్న చర్యల ఫలితంగా ట్రాఫిక్ నియంత్రించటంతోపాటు రహదారి మార్గంపై ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ అధికారులు ఇటీవల ఓసి ప్రభావిత పంచాయతీలకు రహదారులకు నిధులు మంజూరి చేసినట్లుగానే కిలో మీటర్ రహదారిని మరమ్మత్తులు చేస్తే బాగుండేదని స్తానికులు భావిస్తున్నారు.

# నరకానికి నకళ్లుగా జైత్రామ్ తండా రహదారులు

**-పంచాయతీ నిర్లక్ష్యానికి మచ్చుతునక**

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 8*</u>

రహదారుల అభివృద్ధికి వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నామని ప్రభుత్వాలు చెప్తున్నా కొన్ని పంచాయతీలను పరిశీలిస్తే ప్రజాదనం ఎక్కడికి పోతుందనేది అర్దం అవుతుంది. గ్రామానికి ఆయువుపట్టు వంటి రహదారులు అద్వాన్నంగా మారి ఎక్కడ చూసినా అడుగు వేసినా బురదమయంగా మారుతుంది. అసలు అక్కడ రోడ్డు ఉందా అనిపించే దారులు లెక్కలేనన్ని., ఈ పంచాయతీలో పాలకవర్గం ఏం చేస్తుందనేది వారికే తెలియాలి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండలంలోని జైత్రామ్ తండా గ్రామంలో అంతర రహదారులు బురదమయంగా మారి పాదచారులు సైతం నడవలేని పరిస్తితుల్లో ఉన్నారు. సిమెంటు



రహదారి ఏర్పాటుచేసినా మార్గంలోనే వరదనీరు ఆగి బురదమయంగా మారింది. ఇకపోతే అంతర రహదారుల పరిస్తితి అద్వాన్నంగా ఉంది. బారీ వర్షం కురిసినా చిన్న జల్లులు పడ్డా ప్రజలు నడవటానికి కూడా వీలులేని పరిస్తితి. గత 3 సంవత్సరాలుగా పంచాయతీ ఏం పనులు నిర్వహిస్తుందో అర్ధంకాని పరిస్తితి, నెలవారీ పంచాయతీలకు నిదులు వస్తున్నా పట్టించుకునే నాధుడే లేదు. పూర్తిగా ఏజెన్సీప్రాంతంలో ఉన్న ఈ పంచాయతీలో అధికారుల పర్యవేక్షణ



లేకపోవడంతో అభివృద్ధి పనులు సైతం నత్తనడకన కొనసాగుతున్నాయి. పంచాయతీ సిబ్బంది ఏం పనులు నిర్వహిస్తున్నారో వారికే తెలియాలి. రహదారి పక్కన చెత్త చెదారం, మురికినీరు దర్శనమిస్తాయి. ఇప్పటికైనా అధికారులు పంచాయతీలో అంతర రహదారులకు మరమ్మత్తులు చేయడంతోపాటు వరదనీరు వెళ్లిపోయేలా డ్రైయిన్ల నిర్మాణం చేపట్టాలని స్తానికులు కోరుతున్నారు.

# ప్రతిభ గల విద్యార్థికి మేమున్నాము సాయం

వైరా, అక్టోబర్08, ప్రభాతవార్త: వైరాకు చెందిన కొదుమూరు శ్రీనివాసతేజ పదో తరగతిలో పదికి పది జిపిఏ తెచ్చుకొని ప్రతిభ కనబరిచాడు. ఇంటర్మీడియట్ ఫీజు చెల్లించలేక ఇబ్బందిపడుతున్న తరుణంలో మేమున్నాము స్వచ్ఛంద సంస్థను సంప్రదించాడు. ధాలు శ్రీపాద శ్రీవారి అనూషనాథ్, ప్రియాంష్ ఉత్కరీ దంపతులు అందించిన సహకారంతో సంస్థ తరపున రూ.30,800లు వైరా ఏసిపి రెహమాన్ చేతుల మీదుగా విద్యార్థికి అందించారు. స్వచ్ఛంద సంస్థ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని వైరా ఏసిపి మేమున్నాము సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంధం వరుణ్ భార్గవ్, తోట సుధీర్, సింగు హేమంత్, సింగు బద్రి, కె.సత్యనారాయణ, రంగా





కమల్, ఎస్.జయంత్, బానోతు ఉమాలు పాల్గొన్నారు.

# కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

<u>*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా నెలకొంది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, పెద్దలు కుక్క కాటుకు గురైన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. కుక్కల ఆరోగ్యంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కుక్కల బెడదను అరికట్టి గ్రామస్తుల ఇబ్బందులు, భయాఆందోళనను నియంత్రించాలని గ్రామపెద్దలు






గింజల నర్సింహారెడ్డి, వల్లభనేని అశోక్, మాలపోలు చంద్రశేఖర్ తదితరులు శనివారం అధికారులు, పాలకులను కోరారు.




# సర్వీసులు తగ్గడంతో విద్యార్థుల ఇక్కట్లు

**-గతంలో మాదిరిగానే ట్రిప్పులు కొనసాగించాలి**



<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 8*</u>

ప్రతి నిత్యం ఆర్టీసిబస్సు సర్వీసులకు ఆదాయం వస్తున్నా బస్సుసర్వీసులు తగ్గించడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్న వైనమిది. మాదారం-ఖమ్మం బస్సుసర్వీసు గత కొన్ని సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతుంది. కారేపల్లి, మాదారం గ్రామాల మధ్యగల 15 గ్రామాలతో పాటు ఇతర మండలాల ప్రజలు ప్రతి నిత్యం మాదారం-ఖమ్మం సర్వీసులతో ప్రయాణం చేస్తూ ఉంటారు. ఈ ప్రాంతాలలో విద్యార్థులు గతంలో సమయానుకూలంగా బస్సుసర్వీసులు నడపటంతో మాదారం నుండి ఖమ్మంకు సుమారు 100 మంది విద్యార్థులు కారేపల్లి, ఖమ్మం కళాశాలలకు వెళ్లి చదువు కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆర్టీసి యాజమాన్యం కొన్ని ట్రిప్పులను తగ్గించటంతో ఉదయం, మధ్యాహ్నం సమయాలలో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయమై ఖమ్మం ఆర్టీసి అధికారులకు తెలియపరిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గతంలో మాదిరిగా ఉదయం, మధ్యాహ్నం సర్వీసులను కొనసాగించేలా ఆర్టీసి రీజనల్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ , ఎంపిటిసి బాగం రూపా నాగేశ్వరరావులు కోరుతున్నారు.

## పంటలలో యాజమాన్య పద్దతులను అనుసరించాలి

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 8*</u>



గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్దతులను మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. సింగరేణి మండలంలోని పలు పంట పోలాలను శనివారం పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగుచేసిన పత్తి పంట కాయలు ఏర్పడే దశ నుండి కాయలు పగిలే దశ వరకు ఉన్నాయని చేలలో నిల్వ ఉన్న నీటిని గొతులు తీసి బయటకు పారదోలాలన్నారు. ఎక్కడైతే పత్తి కాయలు పగిలాయో అక్కడ కాయకుళ్ల తెగులు సోకే అవకాశం ఉందని వర్షాలుతగ్గటంతోనే పత్తిని తీయాలన్నారు. అదేవిధంగా వరి పంట శాఖీయ ఉత్పత్తిదశ నుండి ఈనిక దశలో ఉందన్నారు. వరి పంటలో ఎక్కువగా సుడిదోమ ఆశించే అస్కారం ఎక్కువగా ఉన్నందున పొలంలో ముందుగా నిల్వ ఉన్న నీటిని తొలగించి పైమెట్రోజన్ పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా కంకులు ఏర్పడే దశలో ఉన్న వరిలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని కారాడ్‌ప్‌హైడ్రోక్లోరైడ్ పిచికారి చేయాలన్నారు. రైతులు సాగుచేసిన పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వైరాలో పలు ఫొటోషాపుల్లో రేట్లను తనిఖీ చేసిన జిల్లా అధ్యక్షులు నాగరాజు

<u>*వైరా, అక్టోబర్08, ప్రభాతవార్త:*</u>



వైరాలో ఉన్న పలు ఫొటో స్టూడియోలను రేట్లు విషయాలపై తనిఖీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజుదేవర రింగు రోడ్డు సెంటర్ నందు ప్రేమ్‌జి స్టూడియోలో ఫొటోస్ రేట్లు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఫొటో స్టూడియో షాప్ యాజమాన్యం అందరూ తెలంగాణ రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ కమిటీ రేట్లు అనుకూలంగా పాటించాలని, లేనియెడల ఎవరైనా పాటించకపోతే వారిపై యూనియన్ కఠిన మైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫొటోగ్రాఫర్స్ నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ముత్యాల నాగేశ్వరరావు, మండల ఫొటోగ్రాఫర్ల ఉపాధ్యక్షులు కాకాటి వినోద్‌కుమార్, మహారాజ్ ప్రేమ్‌జి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# 17న సత్తుపల్లిలో ఎంపీ పార్థసారథిరెడ్డి బహిరంగ సభ

## సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి,అక్టోబర్ 08, (ప్రభాతవార్త):

సత్తుపల్లి నియోజకవర్గంలోని కందుకూరి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టీటీడీ కమిటీ మెంబర్, రాజ్య సభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి పర్యటన ఈనెల 17వ తేదీన ఖరారైంది. ముఖమంత్రి కేసీఆర్ రాజ్య సభ్యుడిగా ఎంపిక చేసిన తరువాత ఈనెల 17న పర్యటనకు వస్తున్న సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పెద్ద ఎత్తున బహి రంగ సభ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక ఏ ర్పాట్లు చేస్తున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామానికి చెందిన బండి పార్థసారథిరెడ్డి ఈ ప్రాంత వాసి కావడంతో ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు



పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎంపీ బండి పార్థసారథిరెడ్డితో పాటు మరో రాజ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) లు మొట్ట మొదటి సారిగా నియోజకవర్గానికి రానున్నారని ఎమ్మెల్యే సండ్ర పత్రికలకు తెలిపారు. ఈనెల 17న నియోజకవర్గ పరిధిలోని తల్లాడలో మధ్యాహ్నం 2. గంటలకు భారీ ర్యాలీ, అనంతరం కలూర్లులో భారీ ర్యాలీ అనంతరం సత్తుపల్లి పట్టణంలోకి ప్రవేశించిన అనంతరం వెంగళరావునగర్ నుంచి భారీ ర్యాలీగా బయలు దేరి జేవీఆర్ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించ తలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో పాటు ప్రముఖ నాయకులు హాజరవనున్నారు. సభ ప్రాంగణ పరిశీలనలో ఎమ్మెల్యేతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,లతో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, జెడ్పిటీసీ కె.రామారావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి,డ సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, హెటిరో డ్రగ్ కంపెనీ ప్రతినిధులు మరియు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# శంకర్రావు మాతృమూర్తికి ఘన నివాళి

సత్తుపల్లి, అక్టోబర్ 08, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మండల టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొడ్డా శంకర్‌రావు మాతృమూర్తి లక్ష్మమ్మ, ఎంపీపీ హైమావతి అత్తగారు దశ దిన కార్యక్రమం వారి స్వగ్రామమైన బేతుపల్లిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సం డ్ర వెంకటవీరయ్య, , మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంలతో పాటు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,, ఆత్మ చైర్మన్ ఎస్.



హరికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, ఎం. నీలిమ తదితరులు హాజరై లక్ష్మమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు టీఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టా



దయానంద్,డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు హాజరై లక్ష్మమ్మ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతినితెలిపారు.

# ఉద్యమాల ద్వారానే కార్మికుల హక్కులు సాధ్యం

మహబూబాబాద్, అక్టోబర్ 08, (ప్రభాతవార్త):

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్మికుల సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి మహబూబాబాద్ జిల్లా 2వ మహాసభను తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఈ నెల 30న నిర్వహిస్తున్నామని ఈ సభకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని, అదేవిధంగా నవంబర్ 6, 7, 8 తేదీలలో రాష్ట్ర మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఐ జాతీయ మహాసభల



సందర్భంగా ఈ నెల 14వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో కదిలి రావాలని కోరారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 08, (ప్రభాతవార్త):

పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించినప్పుడే మున్సిపాలిటీలోని వివిధ వార్డుల ప్రాంతాలు శుభ్రంగా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల ్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డు ప్రాంతంలో రోడ్లను, ఇతర ప్రాంతాలలోని చెత్త, చెదారం శుభతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ రోడ్లన్నీ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వివిధ దుకాణాల యజమానులు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా శుభ్రతకు సహకరించాలని కోరారు.

**.........మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్ష**

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల



పరిశుభ్రత, తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్ డా॥ పాల ్వాయి రాంమోహన్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో డి. ఉపేందర్, ఏఈ సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## వంశీకి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 8

తల్లాడ మండలంలోని నరసింహారావుపేటకి చెందిన గోపిశెట్టి వంశీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహనరావు శనివారం నరసింహారావుపేటలో వంశీ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసారు. నివాళులర్పించిన వారిలో ఎర్రి నరసింహారావు, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా, సుంకర రామయ్య, గోపిశెట్టి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఆసరా లబ్దిదారులు కొత్త ఖాతాలు ప్రారంభించండి

కల్లూరు,అక్టోబర్ 08, (ప్రభాతవార్త



ఆసరా లబ్దిదారులు ఖాతాలలో నగదు పడని వారు కొత్త ఖాతాలను ప్రారంభించి ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని కల్లూరు ఎంపీపీ బీరవల్లి రఘు ఆసరా లబ్దిదారులను కోరారు. కల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఆసరా పింఛన్లు కల్లూరు మండలంకు 2400 పలు రకాల పింఛన్ల అర్హులకు మంజూరయ్యాయని వారిలో నగదు పడనటువంటి వారు బ్యాంక్ కొత్త ఋణాలు ప్రారంభించాలని, జిరాక్స్ నకలును ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని ఎంపిపి కోరారు. విషయం గమనించి ఖాతా జిరాక్స్‌ను అందజేయాలని ఆసరా లబ్దిదారులను కోరారు.

## పది నుంచి పాఠశాలలు పున:ప్రారంభం

కల్లూరు,అక్టోబర్ 08, (ప్రభాతవార్త



ఈ నెల 10 సోమవారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ తెలిపారు. గత నెల 25 నుంచి ఈ నెల 9వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం దసరా బతుకమ్మ ఉత్సవాలు సందర్భం గా 15 రోజులు సెలవులు ప్రకటిం చిందని సెలవులు అయిపోయినందున సోమవారం 10వ తేదీ నుంచి యాథావిధిగా పాఠశాలలు నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం 10వ తేదీ నుంచి యధావిధిగా పాఠశాలలు నడుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలనతో పాఠశాలలకు హాజరు కావాలని కోరారు.

## మాకు 'దళిత బంధు' ఇప్పించండి

### ఎమ్మెల్యేని కలిసిన దళిత జర్నలిస్టులు



సత్తుపల్లి, అక్టోబర్ 08, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా దళితుల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని మండలంలో ఉన్న నిరుపేదలైన దళిత జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం వర్తింపజేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసిప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వివిధ మీడియా సంస్థలలో పనిచేస్తున్నటు దళిత వర్గానికి చెందిన పేద జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తమకు కూడా వర్తించే విధంగా చూడాలని ఎమ్మెల్యే వీరయ్యకు వినతపత్రాన్ని జర్నలిస్టులు అందచేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ జర్నలిస్టు దేవా,ఐ. శ్రీ.నివాసరావు, గురవయ్య, దేవ, తోట అశోక్ కుమార్, సింగిపోగు శివ కృష్ణ, కొత్తపల్లి సుధాకర్, తడికమళ్ల అప్పారావు, కృష్ణ, విష్ణు, సాయి పాల్గొన్నారు.

# మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకే



*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని మండల టీఆర్ఎస్ అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కలకొండ చంద్రశేఖర్‌రావు, మునుగోడు ఎన్నికలలో ప్రచార బాధితులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌ల ఆధ్వర్యంలో మండలం నుండి మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రశాకర్‌రెడ్డి మునుగోడు ప్రజలకు ఎంతో సుపరిచితుడని ఆయనను మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థిగా బీఫామ్ ఇచ్చినందుకు ఆయన గెలుపు కోసం ఎమెనమల్యే కందాళ ఎమ్మెల్సీ తాత మధు ఆధ్వర్యంలో గెలుపు కోసం మునుగోడు నియోజకవర్గ మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామానినన ఎంచుకొని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తిరుగుతూ ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు చేసి గెలుపు కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. మునుగోడు ప్రజలు నమ్మకంతో ఆయనను గెలిపించినందుకు బీజేపీ వారు సూచించిన కాంట్రాక్టర్ కోసం ఆశపడి ప్రజలకు సేవ చేయకుండా రూ. కోట్లు కాంట్రాక్టు కోసం పార్టీ మారి మళ్ళీ కాషాయపు రంగు జెండా పట్టుకొని బీజేపీ అభ్యర్థిగా మునుగోడు ప్రజల ముందు తిరుగుతున్నాడని వారిని ప్రజలు నమ్మరని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, దొండేటి అశ్వినికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్ ముట్టడిని జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* ఈ నెల 10వ తేదీన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్ ముట్టడి, ఆందోళనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు కర్నాటి భానుప్రసాదు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లిలోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు మండల సిపిఐ పార్టీ సమావేశం సంఘం నాయకుడు బాగం నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భానుప్రసాదు మాట్లాడుతూ ఖమ్మం రూరల్ సిఐ అధికారపార్టీకి వంతపాడుతూ సిపిఐ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఖమ్మం రూరల్ సిఐని బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సిపిఐ పార్టీ చేపట్టిన ఆందోళనను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కనకబండి సీతారాములు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మాళోత్ అయోధ్య, మల్లెబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే కందాళ



*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:* మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ బాధిత కుటుంబాలకు శనివారం మండల పరిధిలోని 17గ్రామాల్లో 35మంది బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా ఒక కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున 35కుటుంబాలకు రూ. 3లక్షల 50వేలు అందించారు. ఈ సందర్భంగా కందాళ విజయమ్మ మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న మన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ప్రతి ఒకనకరు గుర్తుంచుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఆదరించి అఖండ విజయంతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ చావా శివరామకృష్ణ, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి, ఆలస్యం నాగేశ్వరరావు, భాషబోయిన శైలజ, ఇస్లావత్ అచ్చమ్మ, చంద్రునాయక్, బానోత్ రంగ, గంట నిర్మలకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు తాతా రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు పరికిపల్లి చంద్రశేఖర్, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, చావా రాజేష్, లపంగి రాములు, ఎర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సిలో సాధారణ ప్రసవం

*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం జరిగింది.కారేపల్లి మండల వాస్తవ్యురాలు మొదటి కాన్పు కొరకు పెద్ద లచ్చతండా కు రాగా పురిటినొప్పులు రావడంతో కామేపల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎం ఉష, పెద్దలచ్చతండా ఆశా కార్యకర్త రేఖా గర్భిణీ స్త్రీని 108 వాహనం ద్వారా పీహెచ్‌సికి తీసుకుని రాగా శనివారం ఉదయం 4:20గంటలకు మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డకు టీకాలు తల్లికి కేసీఆర్ కిట్‌ను అందజేయడం జరిగిందని డాక్టరులు రచ్చ శ్రావణ్‌కుమార్, వేముల స్రవంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాప్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మండల బిజెపి అధ్యక్షుడు మన్నెకు మాతృవియోగం



*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు మాతృవియోగంకు గురైనారు. మన్నె కృష్ణారావు మాతృమూర్తి మన్నె అనసూర్యమ్మ (83) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలు అనసూర్యమ్మకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, స్థానిక గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు కూరాకుల నాగేశ్వరరావు, పలువురు గ్రామ ప్రముఖులు, బంధువులు మృతురాలు మన్నె అనసూర్యమ్మ మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

## శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నున్నా



*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* మండల సీపీఎం కార్యదర్శి,మద్దులపల్లి ఉప సర్పంచ్ అంబటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ శనివారం పరామర్శించారు.శ్రీనివాస్‌రెడ్డి సోదరి కోట పద్మ (55) మృతి చెందడంతో ఆమె మృతదేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.ఆ మె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. .బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.అంబటి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడపాఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యతండాలో మిషన్ భగీరథ (ఇంట్రా) పైప్‌లైన్ లీక్ కావడంతో శనివారం మరమ్మత్తు పనులు నిర్వహించారు.పంచాయితీ సర్పంచ్ గుగులోత్ దేవి, ఉప సర్పంచ్ వింజం నాగభూషణం, కార్యదర్శి అనురాధ ల సారధ్యంలో సిబ్బంది మరమ్మత్తు పనులు నిర్వహించారు.తద్వారా నిలిచిపోయిన ఇంటింటా నీటి సరఫరాను తిరిగి పున: ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగులోత్ భాషనాయక్, పంచాయితీ సిబ్బంది మల్లెంపాటి వెంకటేశ్వర్లు, మంగీలాల్,మిషన్ భగీరథ గ్రిడ్ లైన్‌మెన్ గోకినేపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## లక్షా 20వేలు విలువ గల ఇనుప వస్తువులు చోరీ

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:* నేలకొండపల్లి గ్రామంకు చెందిన పోలంపల్లి వీరయ్య అనే వ్యక్తికి చెందిన డెకరేషన్‌కు సంబంధించిన రూ.1లక్షా 20వేలు విలువ గల సుమారు 19.60 క్వింటాళ్ళ ఇనుప వస్తువులు చోరీకి గురైనాయని బాధితుడు వీరయ్య శనివారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు. చోరీకి గురైన వాటిలో ఇనుప పైపులు, స్టాజీ స్టాండ్‌లు, బల్లలు, ఇనుప జాలీలు, ఇనుప బీములు, ఇనుప రింగ్స్, ఇనుప గ్రిల్స్, ఇనుప గేట్లు దొంగలు ఎత్తుకు పోయారని బాధితుడు వీరయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. చోరీకి గురైన తన ఇనుప సామానులు కొన్నింటిని కొత్తకొత్తూరులోని పాత ఇనుప సామానులు కొనుగోలు చేసే దుకాణంలో కన్పించాయని బాధితుడు పోలంపల్లి వీరయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# సమయమే అన్నింటికీ సమాధానమిస్తుంది

### కార్యకర్తలెవరూ అనవసరంగా తొందరపడవద్దు
### కొమరంబీమ్ విగ్రహావిష్కరణలో మాజీ యంపి పొంగులేటి

**దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 8 ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు, టిఆర్‌యస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం మండలంలో విస్తృత పర్యటన చేశారు. దానిలో భాగంగా మారప్పగూడెం లో ఆదివాసీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉధ్యమనాయకుడు, తెలంగాణ వీరోచిత పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన తో పాటుగా అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలోనే ఉంటారా ..?లేక వేరే పార్టీలోకి వెళుతున్నారా...? వెళితే ఈ నియోజకవర్గానికి యంయల్‌ఏ అభ్యర్థి ఎవరవుతారని కొందరు కార్యకర్తలలో రెకిత్తిస్తున్న పలు అనుమానాలకు సమాధానంగా చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ఏ విషయమైనా సరే, మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న శ్రీనన్న అనే నా నోటి నుండి సమాధానం వచ్చేంతవరకు కార్యకర్తలు గానీ, నాయకులుగానీ పార్టీకి సంబందించిన విషయాలను ఎక్కడా అనవసరంగా తొందరపడి మాట్లాడవద్దని హితవుపలికారు. అన్నిప్రశ్నలకు, అన్ని



అనుమానాలకు కాలమే సమాధానం ఇవ్వాలి తప్ప, ఎవరి చేతుల్లో ఏమీ లేదన్నారు. ఆదివాసీల నాయకుడు కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కావడంతో వివిద రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు విచ్చేశారు.

ముందుగా గాంధీనగరం వద్ద నుండి బుల్లెట్ బండిపై శ్రీనివాసరెడ్డి తన అభిమాన కార్యకర్తల తో పర్యటించారు. మారప్పగూడెంలో విగ్రహావిష్కరణ అనంతరం దమ్మపేట అర్బన్‌కాలనిలో ఓ కుటుంబాన్ని పరామర్శించారు. లింగాలపల్లి, కారంవారి గుంపు ల నుండి గండుగులపల్లి చేరుకున్న పొంగులేటికి ఆదివాసీ సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించారు. పొంగులేటి కూడా ఆదివాసీ బిడ్డలతో కొద్దిసేపు నృత్యాన్ని ఆస్వాదించారు. కొమ్ము తలపాగా ధరించారు. అనంతరం జారే ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలతో ఆత్మీయ పలకరింపు చేశారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డిసిసిబి మాజీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, మట్టా దయానంద్, నాయకులు దారా యుగంధర్, కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, యరగొర్ల రాధాకృష్ణ, సాయిల నర్సి, పర్వతనేని ప్రసాద్, యూత్ అధ్యక్షులు చామర్తి గోపిశాస్త్రి,నాగభూషణ్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు,జూపల్లి రమేష్‌బాబు, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, గండుగులపల్లి యూత్ వెంకట్రావు, జారె రాణీ, సర్పంచ్ మడివి సుశీల, జూపల్లి ఉపేంద్ర, రమేష్,ఏడుకొండలు,మధు తదితరులు ఉన్నారు.





## రామయ్య సేవలో నాగర్‌కర్నూల్ అడిషనల్ కలెక్టర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి నాగర్‌కర్నూల్ అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి కుటుంబసేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## నేడు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**

తెరాస రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మధిర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి నుండి వైరా చేరుకొని అక్కడ నుండి మధిర మండలంలోని వంగవీటి గ్రామానికి రానున్నారు. ఆ తర్వాత మధిర పట్టణంలో అకనకడినుండి అంబర్పేట గ్రామానికి చెరుకుంటారు. అనంతరం బోనకల్ మండలంలో చినపిరవెల్లి, జానకిపురం, రావినూత, బోనకల్ గ్రామాలలో ఆయన పర్యటించనున్నారు. అనంతరం చింతకాని మండలంలోని నాగిలిగుండా, కోమట్లగూడెం, చింతకాని, నర్సింహాపురం, కోడుమూరు గ్రామాలలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన కొనసాగుతున్నది. ఈ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం కావడంతో పాటు పలు పరామర్శలు ఇతర ప్రైవేట్ కార్యక్రమాలలో ఆయనతో పాటు ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు.

## టీఆర్ఎస్ నుండి టీడీపీలోకి చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**



మధిర మండలం చిలుకూరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు పరిమి బెంజిమెన్ అతని అనుచరులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మధిరలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు మల్లాది హన్మంతరావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర తేదేపా ఉపాద్యక్షుడు డా॥ వాసిరెడ్డి రామనాథం బెంజిమాన్‌తో పాటు ఆయన సహచరులు మంద నాగేశ్వరరావు, చేపల మడుగు బాబురావు, సిద్దల మోహన్‌కుమార్‌లకు పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. టీడీపీని వీడిన వారందరూ తిరిగి పార్టీలో చేరాలని రామనాథం పిలుపునిచ్చారు. అనంతరం బెంజిమాన్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చేకూరి శేఖర్‌బాబు, మధిర టౌన్ అద్యక్షులు హన్మంతరావు, మధిర రూరల్ మండల టీడీపీ కార్యదర్శి మాదాల నర్సింహారావు, ఖమ్మం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనీడి జగన్ మోహన్‌రావు, కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయకులు గద్దల ప్రకాశరావు, గద్దల ఆనందరావు, కార్మిక నాయకులు వేల్పుల కొండ, ఎస్సీ నాయకులు పగిడిపల్లి కాశీరావు, తెలుగు యువత నాయకులు దేవభక్తుని వెంకట్, నాయకులు సట్టు వెంకటేశ్వర్లు, మాదాల సాయి వీరవల్లి కోటేశ్వరరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడుకు తరలిన ముఖ్య నేతలు



**-మంత్రికి సిఎం కీలక బాధ్యతలు**
**-కొరిత్కల్, దుబ్బాకాల్వలో ప్రచారం**
**-నియోజకవర్గంలో శ్రేణులు ఎంపిక**
**-నేడు పువ్వాడ పర్యటన ఖరారు**

**రఘునాథపాలెం, అక్టోబర్8 ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గ శాసనసభ్యుడు,రాష్ట్ర రవాణాశ్శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు మునుగోడు ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకొని మంత్రిని రంగంలోకి దింపారు శనివారం నియోజకవర్గంలోని ముఖ్య నేతలను మంత్రి ఎంపిక చేయడంతో వారందరూ మునుగోడు తరలివెళ్లారు. మంత్రి ఆదేశాల ప్రకారం ఎంపిక చేసిన తెరాస శ్రేణులు అక్కడికి చేరుకున్నారు.ఈ ఉపఎన్నిక దృష్ట్యా సిఎం మంత్రి పువ్వాడ ప్రధానంగా కొరిత్కల్,ద్బుకాల్వ రెండు గ్రామాల్లోఇంచార్జ్‌గా నియమించారు. ఆదివారం మంత్రి స్వయంగా ఆ గ్రామాలకు చేరుకొని ప్రచార ఘట్టాన్ని ప్రారంభిస్తారు. పార్టీ అధిష్టానం మంత్రి తన వాక్చాతుర్యంతో నమ్మకంగా పనిచేస్తారనే దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహదపడాలని సూచించారు. రాజకీయంగా మంత్రి అనుసరిస్తున్న విధానం, తన చాణక్యత వ్యూహాలకు ప్రతి వ్యూహల రచనలో దిట్టని సిఎం నిర్ణయించి ఈ బాధ్యతలు ప్పగించారు. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికలో అధికార పార్టీకి బలాన్ని చేకూర్చే విధంగా పనిచేయాలని ముందుగానే మంత్రి ముఖ్యులను ఎంపిక చేసి పంపించారు.కర్తవ్య నిర్వహణ గురిపెట్టిన బాణం లాంటి వ్యూహం సైతం మార్చగల మంత్రముగ్ధం చేయగల చాతుర్యం మెండుగా ఉన్నాయి. ఉద్దండులను మించిన రాజీకీయ చతురత ఉన్నందువల్ల సిఎం సైతం మంత్రిని ఈ ఎన్నికలలో ఉపయోగించుకుంటున్నారు. గతంలో హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇంచార్జ్‌గా పనిచేసి ప్రచారాన్ని హోరెత్తించి అక్కడి కార్పొరేటర్ విజయానికి మంత్రి చేసిన కృషే మనుగోడు ప్రచార బాధ్యతలు కీలకం కానున్నాయి. ఖమ్మం అసెంబ్లీ నియోజకర్గంలో రఘునాథపాలెంతో పాటు నగర ముఖ్య నేతలందరూ మునుగోడులో మకాం వేశారు.

## టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే భట్టి విక్రమార్క

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**



మధిర మండలం వంగవీడు గ్రామంకు చెందిన పలువురు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేశారు. మదిర శాసన సభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ఐలూరి సత్యనారాయణెడ్డి ఆద్వర్యంలో శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సూరంశెట్టి కిషోర్ అద్యక్షతన 80 కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా కొత్తగా పార్టీలో చేరిన వారికి మల్లు విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ఏఐసీసీ అద్యక్షురాలు సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఎంతో అభివృద్ధి లోకి తీసుకురావచ్చని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, దార బాలరాజు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ, పుట్టా పుల్లారావు, ఆదిమూలం శ్రీనివాస్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

**– తెరాస నుంచి కాంగ్రెస్‌లో ఎవ్వరు చేరలేదు : టీఆర్ఎస్**

వంగవీడు గ్రామం నుంచి శనివారం స్దానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సమక్షంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన 80 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరినట్లు జరిగిన ప్రచారాన్ని తెరాస నాయకులు తీవ్రంగా ఖండించారు. తమ పార్టీకి సంబందించిన వారెవరు కాంగ్రెస్ పార్టీలో చేరే లేదని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే తిరిగి కండువాలు కప్పి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.